

## ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో..

అక్టోబరు 7 దాడుల రూపకర్త హతం



## అదానీ కోసమే ఫోన్ ట్యాపింగ్

మోదీ సర్కార్‌పై రాహుల్ ధ్వజం



## ఎంపీపై దాడి అప్రజాస్వామికం!

ఎమ్మెల్యే మాణిక్‌రావు

# కౌలు రైతులకూ రైతు భరోసా ఇస్తాం



కొల్లాపూర్:అక్టోబర్31 యదార్థవాది ప్రజా తెలంగాణ. దొరల తెలంగాణ మధ్య ఈ ఎన్నికలు జరగనున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు కావాలంటే తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు.కొల్లాపూర్‌లో నిర్వహించిన పాలమూరు ప్రజా భేరి సభలో రాహుల్ మాట్లాడుతూ.. భారాస, భాజపాపై విమర్శలు గుప్పించారు.''కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని ఆరోపిస్తున్నారు. అందులో వాస్తవం లేదు.. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే కౌలు రైతులతో సహా అందరికీ రైతు భరోసా కింద రూ.15వేలు అందిస్తాం. ఉపాధి హామీ కూలీలకు కూడా రూ.12వేలు ఇచ్చి ఆదుకుంటాం. దిల్లీలో ముఖ్యమైన సమావేశం ఉన్నా.. ప్రియాంక అనారోగ్యం దృష్ట్యా నేను ఈ పర్యటనకు వచ్చా. మనది రాజకీయ అనుబంధం కాదు.. కుటుంబ అనుబంధం. కొల్లాపూర్ సభకు తప్పక వస్తానని ప్రియాంక హామీ ఇచ్చారు. అందుకే, టికెట్ల విషయంలో దిల్లీలో సీఈసీ భేటీ ఉన్నా సభకు హాజరయ్యా. ఓవైపు సీఎం కుటుంబం.. మరోవైపు తెలంగాణ సమాజం.. నిరుద్యోగులు, మహిళలున్నారు. దొరల తెలంగాణలో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగింది. భారాస, భాజపా కలిసి తెలంగాణ ప్రజల సొమ్ము దోపిడీ చేశాయి" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇన్‌ఛార్జి మాణిక్‌రావు ఠాక్రే, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జూపల్లి కృష్ణారావు తదితరులు సభలో పాల్గొన్నారు.




# సాగర్ ఆయకట్టుకు శాశ్వత పరిష్కారం

- నీటి సమస్యలు తొలగించే చర్యలకు శ్రీకారం
- డిండి ప్రాజెక్టుతో దేవరకొండ సస్యశ్యామలం
- అభివృద్ధి కొనసాగాలంటే బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి మీ కళ్లముందే ఉంది
- కాంగ్రెస్ కల్లబొల్లి మాటలతో బోల్తా కొట్టొద్దు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిఎం కెసిఆర్ ప్రచారం



మిగతా 2లో

నల్లగొండ,అక్టోబర్31యదార్థవాది : నాగార్జున సాగర్ ఆయకట్టు రైతుల సాగునీటి కష్టాలను తొలగించేందుకు అద్భుతమైన పథకాన్ని తీసుకురాబోతున్నట్లు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు.డిండి ప్రాజెక్టు పూర్తితో ఈ ప్రాంత ప్రజల సాగు కష్టాలు తొలగిపోతాయని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సిఎం సుడిగాలి పర్యటనలతో ప్రచారం నిర్వహించారు. మిర్యాలగూడలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఎన్నికల్లో మిర్యాలగూడ ఎమ్మెల్యేగా భాస్కర్‌రావును గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 'ప్రజలు ఎన్నేళ్లు కొట్లాడాలి.. ఎందుకు ఎట్లాడాలి .. ప్రజల ఖర్మనా దేని కోసం కొట్లాడాలి ? నేను అందరికీ ఒక మాట ఇస్తున్నా. మిర్యాలగడ్డ మీదనుంచి చెబుతున్నా. కృష్ణానదిలో ఈ సారి నీళ్లు తక్కువ వచ్చాయి. కర్నాటకలో ఆపుకున్నరు. శ్రీశైలం దాకా వచ్చినయ్. సాగర్‌కు బొట్టు రాలే. ఉన్నదాంట్లో సర్దుతున్నాం. మంచినీళ్లకు, వ్యవసాయానికి ఇస్తున్నాం. ప్రతి సందర్భంలో ఈ బాధ ఉంటుంది. ఈ బాధ శాశ్వతంగా తీరే ఆలోచన బీఆర్ఎస్ చేస్తున్నదని అన్నారు. గోదావరిలో పుష్కలమైన జలాలు ఉన్నాయ్. మనం కాళేశ్వరం కట్టుకున్నాం. ఆసిఫ్‌నగర్ కెనాల్ ఉందో.. దాని ద్వారా తెస్తే డైరెక్టర్‌గా నల్లగొండ ఉదయసముద్రానికి నీళ్లు వస్తయ్. దాని నుంచి పెద్దదేవులపల్లి చెరువులోకి నీరు తీసుకురావొచ్చు. దాంతో శాశ్వతంగా సాగర్ ఆయకట్టు రైతుల బాధ

## మద్దతుగా నిలిచిన వారందరికి కృతజ్ఞతలు

- జీవితంలో ఏ తప్పూ చేయలేదు...చేయబోను
- అభిమానం చాటిన వారందరికీ రుణపడి ఉంటా
- జైలువద్ద చంద్రబాబు భావోద్వేగ ప్రసంగం



రాజమండ్రి,అక్టోబర్31 యదార్థవాది :రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి విడుదల అయిన అనంతరం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ..తనకోసం కష్టపడ్డ తెలుగు రాష్ట్రాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ 52 రోజులుగా ప్రజలు తనకు అండగా నిలిచారని అది మరచిపోలేనని చెప్పుకొచ్చారు. తాను కష్టకాలంలో ఉన్నప్పుడు తనకు, తన కుటుంబానికి అండగా

మిగతా 2లో

## చంద్రబాబుకు ముందున్నది ముసళ్ల పండగ


వచ్చింది మధ్యతంర బెయిల్ మాత్రమే

స్కిల్ కేసులో ఆధారాలు ఉన్నాయి: సజ్జల



అమరావతి,అక్టోబర్31యదార్థవాది చంద్రబాబుకు కండీషనల్ బెయిల్ మాత్రమే ఇచ్చారని మంత్రి సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కేసులో ఆయన మళ్లీ జైలుకు వెళ్లక తప్పదని, తప్పుల నుంచి తప్పుకోలేరని వ్యాఖ్యానించారు. మధ్యంతర బెయిల్ రాగానే టీడీపీ సంబరాలు జరుపకోవడంలో అర్థం లేదని మండపడ్డారు. స్కిల్ స్కామ్‌లో చంద్రబాబు పాత్ర స్పష్టంగా ఉందని తెలిపారు. చంద్రబాబు మాజీ పీఎస్ పెండ్యాల శ్రీనివాస్‌ను విచారిస్తే అన్ని విషయాలు బయటికి వస్తాయని అన్నారు. మధ్యంతర బెయిల్ రాగానే నిజం గెలిచినట్టా అని సజ్జల ప్రశ్నించారు. వ్యవస్థలను చంద్రబాబు మేనేజ్ చేస్తారని సజ్జల దుయ్యబట్టారు.

# రాష్ట్రం కుదేలు అయ్యింది



నల్లగొండ జిల్లా : యదార్థవాది సీఎం కేసీఆర్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ప్రజా ఆశీర్వాద సభల్లో పాల్గొంటూ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు .మిర్యాలగూడ ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ రైతుబంధు దుబారా అన్న తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ ఉత్తమ్‌కుమార్ రెడ్డి వ్యాఖ్యాల్ని ఖండించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీకి ఎవరో ఒకరు వస్తారు.బీఆర్ఎస్ వ్యక్తిని చూసి ఓటెయ్యండి. కాంగ్రెస్ వైఖరితో రాష్ట్రం కుదేలు అయ్యింది. రైతుబంధు దుబారా అన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు సరికాదు. దళితబంధును పుట్టించింది దేశంలో కేసీఆరే.

అడవిదేవుల పల్లి వద్ద కృష్ణా నదికి గోదావరిని లింక్ చేస్తాం. మిర్యాలగూడకు కళాభారతి మంజూరు చేస్తున్నాం' అని సీఎం కేసీఆర్ ప్రకటించారు.అంతకు ముందు ఎన్నికల ప్రచారంలో భాగంగా, సీఎం కేసీఆర్ హుజుర్‌నగర్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో రైతుబంధు పదాన్ని ఈ ప్రపంచంలో పుట్టించిందే కేసీఆర్ అని సీఎం తెలిపారు.



భారతీయులకు

## వీసా అక్కర్లేదు..

థాయ్‌లాండ్ కీలక నిర్ణయం

బ్యాంకాక్: పర్యాటక రంగాన్ని ప్రోత్సహించేందుకు థాయ్‌లాండ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భారత్, తైవాన్ దేశాలవారు వీసా లేకుండానే తమ దేశంలో 30 రోజులపాటు పర్యటించేందుకు అనుమతించాలని నిర్ణయించింది.నవంబరు 10వ తేదీ నుంచి వచ్చే ఏడాది మే 10 వరకు ఈ సడలింపు ఇవ్వనుంది. ఎక్కువ మంది పర్యాటకులను ఆకర్షించాలనే ఉద్దేశంతో థాయ్‌లాండ్ కేబినెట్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రధాని శ్రేట్టా థవిసిన్ తెలిపారు.

## భారాసలో చేరిన నాగం, విష్ణువర్ధన్‌రెడ్డి..

గులాబీ కండువా కప్పిన కేసీఆర్



మిగతా 2లో

హైదరాబాద్: యదార్థవాదిమాజీ మంత్రి నాగం జనార్దన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి భారాసలో చేరారు. నేతలకు భారాస అధినేత, సీఎం కేసీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాగం, విష్ణువర్ధన్‌రెడ్డి తమ అనుచరులతో కలిసి భారాసలో చేరారు.ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ తన మిత్రుడు నాగం జనార్దన్‌రెడ్డి, యువనేత విష్ణువర్ధన్‌రెడ్డికి హృదయపూర్వకంగా భారాసలోకి

పీడవదిలిపోతుంది. ఈ పద్ధతుల్లో ఆలోచించాలి. ఉత్తమ్ కుమార్‌రెడ్డి పెద్దమనిషి. ఆయన చెబుతున్నడు ప్రజలు కట్టే అమూల్యమైన పన్నుల డబ్బులను రైతుబంధు రూపంలో ఇచ్చి కేసీఆర్ దుబారా చేస్తున్నడు అని చెబుతున్నడు. రైతుబంధుకు డబ్బులు ఇస్తే

ముఖ్యమంత్రి శివకుమార్ అనేటాయన ఉన్నడు. మొన్న మనదగ్గరికి వచ్చిండు. కేసీఆర్ నువ్వు కావాలంటే మా కర్నాటకు రా.. మా అందం చూడు ఇగ.. మేం ఐదుగంటల కరెంటు ఇస్తున్నం అంటున్నడు. ఇక్కడ 24గంటలు కరెంటు ఇస్తున్నం సన్నాసి.. నీ ఐదుగంటలకు

రోజు చేయకపోవచ్చు.. రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ అంత లేకపోవచ్చు. కానీ ఆ నినాదం వస్తే.. వారిలో ఆత్మవిశ్వాసం రావాలి.. దఫాల వారీగా అయినా సరేనని కంకణం కొట్టుకొని ఇంటికి రూ.10లక్షలు ఇచ్చేలా దళితబంధు కార్యక్రమాన్ని తీసుకువచ్చాం. దళిత సమాజం

గ్రామాలు, పల్లెలు ఎట్లా కళకళలాడాలి ? పచ్చదనం ఎట్లా ఉండాలని ఒక్కొక్క కార్యక్రమాలు నిర్ణయించాం. ఆడబిడ్డల గోస తీరాలని, దూప తీరాలని మిషన్ భగరీథ ద్వారా శుద్ధమైన మంచినీళ్లు తెచ్చుకున్నాం. కరెంటు బాధను శాశ్వతంగా దూరం చేసుకున్నాం.

ఇజ్రాయెల్‌లోని కిబ్బుట్జ్, నెతివ్ హసారా ప్రాంతాలపై హమాస్ మిలిటెంట్ల దాడి వెనుక మాస్టర్ మైండ్ నసీమ్" అని ట్వీట్‌లో పేర్కొన్నారు.నసీమ్ అబు, హమాస్ వైమానిక దళానికి నాయకత్వం వహిస్తున్నాడని ఐడీఎఫ్ తెలిపింది. ఇతని పర్యవేక్షణలోనే అక్టోబరు 7న పారాగ్లైడర్లు, డ్రోన్ల సాయంతో హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్‌పై దాడి చేశారని వెల్లడించింది. రెండు రోజుల క్రితం ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో దరాజ్ తుఫా బెటాలియన్‌కు చెందిన ముగ్గురు కీలక ఆపరేటర్లు మృతిచెందినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో హమాస్ జరిపిన మారణహోమంలో ఈ బెటాలియనే కీలక పాత్ర పోషించినట్లు పేర్కొంది.

## భారాసలో చేరిన నాగం, విష్ణువర్ధన్‌రెడ్డి..

(మొదటి పేజీ (తరువాయి)

స్వాగతం పలుకుతున్నట్లు చెప్పారు. నాగం జనార్దన్‌రెడ్డి 1969 ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లారని ఆయన గుర్తుచేశారు. పార్టీలోకి రావాలని ఆహ్వానం పలికితే నాగం అంగీకరించారని చెప్పారు. తెలంగాణ, హైదరాబాద్‌లోని సామాన్య ప్రజల కోసం పోరాడిన నాయకుడు పి.జనార్దన్‌రెడ్డి (పీజేఆర్) అని కేసీఆర్ అన్నారు. ఆయన వ్యక్తిగతంగా తనకు మిత్రుడని చెప్పారు. పీజేఆర్ కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి పార్టీలో చేరడం సంతోషమన్నారు. నాగం, విష్ణువర్ధన్‌రెడ్డి భవిష్యత్ తన బాధ్యతని ఈ సందర్భంగా కేసీఆర్ చెప్పారు.

## రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు బయట ఉద్విగ్న వాతావరణం. చంద్రబాబు కోసం వందల సంఖ్యలో అభిమానులు

రాజమహేంద్రవరం: అనారోగ్య కారణాల దృష్ట్యా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబుకు హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే.ఈ క్రమంలో రాజమహేంద్రవరం జైలు నుంచి విడుదలైన తమ అధినేతను చూసేందుకు వందల సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు జైలు వద్దకు వచ్చారు. దీంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 'జై తెలుగుదేశం.

. జై జై చంద్రబాబు' అంటూ కార్యకర్తల నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగిపోయింది. తెదేపా ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ, తెదేపా నేతలు పయ్యావుల కేశవ్, చింతమనేని ప్రభాకర్, కంభపాటి రామ్మోహన్ రావు, టీడీ జనార్ధన్ సహా పలువురు జైలు వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా జైలు బయట ఆంక్షలు విధించడంతో పోలీసులు వ్యవహరిస్తున్న తీరును అచ్చెన్నాయుడు ఖండించారు.

''ఎప్పుడూలేని ఆంక్షలు విధిస్తున్నారు. చంద్రబాబుకు బెయిల్ రావడంతో తాడేపల్లిలో ఉన్న జగన్ భయపడుతున్నారు. సంబంధం లేని కేసులో మా అధినేతను 52 రోజులు జైలులో పెట్టారు. ఇప్పుడు బెయిల్

వచ్చి, చంద్రబాబు బయటకు వస్తున్నారని తెలిసిన తర్వాత రాజకీయాలు, వర్గాలు, ప్రాంతాలకు అతీతంగా స్వచ్ఛందంగా వచ్చి తమ నాయకుడిని చూసుకుందామని వస్తే, ఇంత దారుణమైన పరిస్థితి ఎప్పుడూ చూడలేదు. అడుగడుగునా బారికేడ్లు పెట్టారు. సీనియర్ నేతలైన మాపైనే కఠినమైన ఆంక్షలు పెడుతున్నారు. ఇది ఈ ప్రభుత్వ పతనానికి నాంది. మమ్మల్ని అణచివేయాలని చూస్తే, మీరే ఇబ్బందులు పడతారు'' అని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

చంద్రబాబు జైలు నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు వద్ద ఉద్విగ్న వాతావరణం నెలకొంది. 52 రోజులుగా జైలులో ఉన్న చంద్రబాబును చూసేందుకు ఏపీతో పాటు
తెలంగాణ నుంచి కూడా పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలిరావడంతో కోలాహలంగా మారింది. పోలీసుల బారికేడ్లు తోసుకుని కార్యకర్తలు జైలు వద్దకు దూసుకెళ్లారు. జై చంద్రబాబు అంటూ నినాదాలతో హోరెత్తించారు.

# మద్దతుగా నిలిచిన వారందరికి కృతజ్ఞతలు

(మొదటి పేజీ (తరువాయి)

ఉండటంతోపాటు తన విడుదలకు ప్రత్యేక పూజలు, అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనకు అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికీ జీవితాంతం తోడుగా ఉంటానని అన్నారు. నాడు తాను
చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లేలా చాలా మంది రోడ్డుమీదకు వచ్చి సంఘీభావం తెలిపారని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ప్రపంచం మెత్తం తాను చేసిన అభివృద్ధిని, విధానాలను తెలియజేస్తూ ప్రజలకు వివరించారని అన్నారు. ఈ కార్యక్రమాలతో తన జీవితం ధన్యమైందని అన్నారు. 45 ఏళ్ల రాజకీయ జీవితంలో తాను ఏతప్పు చేయలేదని.. చేయ బోనని.. చేసినా ఉపేక్షించినా సహించను అని చంద్రబాబు నాయుడు వెల్లడించారు. ఏ తప్పు చేయక పోవడమే తన నిబద్ధత అని చెప్పుకొచ్చారు. సంఘీభావం తెలిపిన అన్ని రాజకీయ పార్టీలకు చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలు, నాయకులు తనకు సహకరించారని వారందరికీ మనస్ఫూర్తిగా అభినంద నలు తెలియజేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. సీపీఐ,సీపీఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలోని కొందరు సంఘీభావం ప్రకటించారని వారందరికీ చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.
హైదరాబాద్‌లో ఐటీ ఉద్యోగులు కూడా మొన్న సంఘీభావం తెలిపారు. నేను చేపట్టిన విధానాల వల్ల లబ్ధి పొందినవారంతా మద్దతిచ్చారని సంతోషం వ్యక్తం చేశారు. చంద్రబాబు సాయంత్రం 4 గంటలకు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి విడుదల అయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకు భార్య నారా భువనేశ్వరి, కుమారుడు నారా లోకేశ్, కోడలు నారా బ్రాహ్మణి, మనవడు దేవాన్ష్, నందమూరి బాలకృష్ణలు చంద్రబాబు నాయుడుకు ఎదురెళ్లి స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడుకు కుటుంబ సభ్యులతోపాటు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసుతోపాటు మరికొంతమంది టీడీపీ నేతలు అక్కడకు చేరుకున్నారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ అభిమానులు, నేతలు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు ప్రధాన గేటు వద్దకు తరలి రావడంతో అక్కడ సందడి నెలకొంది. ఇకపోతే చంద్రబాబు నాయుడు రాజమహేంద్రవరం సెంట్రల్ జైలు నుంచి ప్రధాన గేటు వరకు కాలినడకన చేరుకున్నారు. అనంతరం అక్కడ నుంచి ఎన్ఎస్‌జీ వాహనం వద్దకు చేరుకున్నారు. ఆ తర్వాత ఉండవల్లి బయలు దేరారు. చంద్రబాబు నాయుడు భారీ ఊరేగింపు కాకుండా..ప్రధాన కూడలి వద్ద చంద్రబాబు నాయుడు అభివాదం చేసేలా టీడీపీ నాయకత్వం ఏర్పాట్లు చేసింది. ఉండవల్లిలోని తన నివాసం వరకు చంద్రబాబు నాయుడు 26 నియోజకవర్గాల మీదుగా చంద్రబాబు కాన్వాయ్ వెళ్తుంది.

# అదానీ కోసమే ఫోన్ ట్యాపింగ్

న్యూఢిల్లీ: ఫోన్ ట్యాపింగ్ అంశం అధికార బీజేపీ, ప్రతిపక్షాల మధ్య పొలిటికల్ హీట్ పెంచుతోంది. విపక్ష ఎంపీలకు యాపిల్ నుంచి వార్నింగ్ మెసెజ్‌లు రావడంతో నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు అల్గారిథమ్ లోపం యాపిల్ నుంచి ఈ సందేశాలు వస్తున్నట్లు కేంద్రం చెబుతోంది. ఇక కేంద్రం సమాధానంపై శివసేన (ఉద్ధవ్ వర్గం) ఎంపీ ప్రియాంక చతుర్వేది సెటైర్లు వేశారు. ప్రతిపక్షాల ఫోన్లలో మాత్రమే యాపిల్ అల్గారిథమ్ పనిచేయకపోవడం హాస్యాస్పందంగా ఉందన్నారు.కేంద్రంలోని మోదీ సర్కార్‌పై కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ఫైర్ అయ్యారు. విపక్ష ఎంపీలు, నేతలపై కేంద్రం నిఘా పెట్టిందని రాహుల్ ధ్వజమెత్తారు.
ప్రతిపక్ష నేతల ఫోన్ల ట్యాపింగ్‌లు అవుతున్నాయని తెలిపారు. ప్రశ్నించేవారి నోళ్లు నొక్కేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. అదానీ కోసమే ఫోన్ ట్యాపింగ్‌లు చేస్తున్నారని విమర్శించారు. ఫోన్ ట్యాంపింగ్‌లకు భయపడేది లేదని స్పష్టం చేశారు. కావాలంటే తన ఫోన్ ఇస్తానని, తీసుకోవాలని సవాల్ విసిరారు. కాగా పలువురు విపక్ష నేతల ఫోన్లకు యాపిల్ సంస్థల నుంచి వార్నింగ్ మెయిల్స్ వచ్చాయి. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా,
కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్, ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, శివసేన(ఉద్దవ్ వర్గం) ఎంపీ ప్రియాంక చతుర్వేది, ఆప్ రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా, తదితరులకు స్టేట్ స్పాన్సర్డ్ అటాకర్స్ తమ ఐఫోన్, ఈ-మెయిల్స్ హ్యాక్ చేస్తున్నట్లు హెచ్చరికలు అందాయి.

# చంద్రబాబుకు బెయిల్ పై ప్రవాసాంధ్రులు సంతోషం

వాషింగ్టన్ డీసీ,అక్టోబర్31 చంద్రబాబుకు బెయిల్ రావడంపై ప్రవాసాంధ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వాషింగ్టన్ డీ.సీ లోని భారత రాయబార కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి పూలతో ఘన నివాళి అర్పిరారు. 'నిజం గెలవాలి' అని మహాత్ముని సాక్షిగా నినదించారు. ఈ కార్యక్రమాన్ని భాను ప్రకాష్ మాగులూరి సమన్వయ పరిచారు .ఏనాటికైనా సత్యమే గెలుస్తుందని రుజువయ్యిందన్నారు. ప్రజలకు దూరం చూసే కుట్రలో భాగంగానే చంద్రబాబుపై అక్రమ కేసు నమోదు చేశారు. మాజీ



ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. న్యాయం చేయాల్సిన చోట జాప్యం జరగటం అన్యాయం అని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం రోజురోజుకూ పతనమవుతోందన్నారు. తెలుగువారి అభ్యున్నతి కోసం ఒక శ్రమ జీవి చేసిన చెదరని, చెరిగిపోని శతాబ్దపు సంతకం నారా చంద్రబాబు నాయుడని నినదించారు. తమ బిడ్డల భవిష్యత్తుకు ఆనాడు ఆయన చేసిన నిరంతర కృషి, తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు, పట్టు వదలని సత్సంకల్పం ఫలితమే ఈనాడు అమెరికాలో తెలుగు జాతి శాశ్వత విజయకేతనం అన్నారు. కార్యక్రమంలో జానకిరామ్, రమేష్ గుత్తా, నెహ్రూ, భాను ఆకర్ష్ వలేటి, ఆచంట శ్రీకాంత్, రమేష్ అవిర్నేని, నరేష్, వినీల్, పెద్ది సాంబశివం రావు, వీరనారాయణ, ప్రభు, దుర్గాప్రసాద్, బసవరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో బిఆర్ఎస్‌కు షాక్

కాంగ్రెస్‌లో చేరనున్న మాజీ ఎమ్మెల్యే జలగం రాహుల్ సమక్షంలో పార్టీలో చేరే అవకాశం

ఖమ్మం,అక్టోబర్31 కొత్తగూడెం మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు కారు దిగి చేయి అందుకొనున్నారు. గత కొంత కాలంగా బీఆర్ఎస్ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పేశారు. రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు. జలగం వెంకట్రావు చేరిక కోసం కేవీపీ రామచంద్రరావు మంతనాలు జరిపారు. జలగం వెంకట్రావు 2004లో సత్తుపల్లి నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అనంతరం సత్తుపల్లి సీటు ఎస్సీలకు రిజర్వ్ కావడంతో ఖమ్మం నుంచి కాంగ్రెస్ టికెట్ ఆశించారు. కానీ టికెట్ దక్కకపోవడంతో ఇండిపెండెంట్ గా పోటీ చేసి 2 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. తర్వాత టీఆర్ఎస్‌లో చేరి కొత్తగూడెం నుంచి పోటీ చేశారు. 2014 ఎన్నికల్లో టీఆర్ఎస్ తరఫున ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్తగూడెం నుంచి పోటీ చేసిన ఆయన ఒక్కరే విజయం సాధించారు. అయితే.. 2018లో టీఆర్ఎస్ నుంచి మళ్లీ అక్కడి నుంచే పోటీ చేయగా.. కాంగ్రెస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు చేతిలో ఓటమి పాలయ్యారు.

తర్వాత వనమా గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ ఎన్నికల్లో వనమాకే టికెట్ ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ. దీంతో జలగం అసంతృప్తి తో ఉన్నారు. వనమా ఎన్నిక చెల్లదంటూ న్యాయపోరాటం చేస్తున్నారు. ఇప్పటికే జలగానికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇవ్వగా.. వనమా సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కాంగ్రెస్ పార్టీ జలగం వెంకట్రావుకు కాంగ్రెస్ కొత్తగూడెం టికెట్ ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మొదట ఈ సీటును సీపీఐకి ఇవ్వాలని కాంగ్రెస్ భావించింది. కానీ, పొత్తులు కుదరని పక్షంలో కొత్తగూడెం నుంచి జలగం వెంకట్రావును బరిలోకి దించాలని కాంగ్రెస్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఖమ్మంలో బలమైన బీఆర్ఎస్ నేతలంతా కాంగ్రె?స పార్టీలో చేరిపోయారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు పలువురు వారి అనుచరులు కాంగ్రెస్ పార్టీలో చేరడంతో బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో జలగం కూడా కాంగ్రెస్ లో చేరనుండటంతో ఆ పార్టీకి మరిన్ని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీకిపెద్దగా బలం లేదు. 2014తో పాటు 2018లోనూ ఆ పార్టీకి ఒక్కొక్క సీటే లభించింది. అయితే అక్కడ ఇతర పార్టీల నుంచి చేరిన వారు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ లో చేరిపోయేవారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ చేరిన వారికే టిక్కెట్లు ఇస్తోంది.

# ఎంపీపై దాడి అప్రజాస్వామికం!

మెదక్: మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి అప్రజాస్వామికమని ఎమ్మెల్యే మాణిక్‌రావు అన్నారు. జహీరాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజాతీర్పును ఎదుర్కొనలేకనే భౌతిక దాడులు, హత్యా రాజకీయాలకు తెగబడడం దారుణమన్నారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలపై దాడులు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఐడీసీ చైర్మన్ తన్వీర్, ఎస్సీ కార్పొరేషన చైర్మన్ నరోత్తం, బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవిప్రసాద్, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రతిఒక్కరూ ఖండించాలి!**

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై జరిగిన దాడిని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమని, భౌతిక దాడులకు దిగడం ప్రజాస్వామ్యానికి పెనుముప్పన్నారు. హింస రాజకీయాలను ప్రతిఒక్కరూ ఖండించాలని కోరారు.

**ఎంపీపై దాడి అమానుషం..**

ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై కత్తితో దాడి చేయడం అమానుషమని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్‌చైర్మన్ మఠం భిక్షపతి ఖండించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పర్యటిస్తున్న ఆయనపై కత్తితో దాడి చేయడం దర్మార్గమన్నారు. ప్రభాకర్‌రెడ్డి త్వరగా కొలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

# రాజమండ్రి జైలు వద్ద పోలీసుల ఆంక్షలు

## - టిడిపి నేతలు భారీగా రావడంపై ఆగ్రహం



రాజమహేంద్రవరం,అక్టోబర్31 రాజమండ్రి సెంట్రల్ జైలు దగ్గర ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కాసేపట్లో చంద్రబాబు జైలు నుంచి విడుదల కానున్నారని తేలడంతో భారీగా అభిమానులు చేరుకున్నారు. ఈ క్రమంలో రాజమండ్రి సెంట్రల్ జైలు వద్దకు వస్తున్న తెలుగుదేశం పార్టీ నేతలు అందరిని పోలీసులు అడ్డుకున్నారు. చంద్రబాబు నాయుడుని చూడకుండా అడ్డుకోవడంపై నేతల తీవ్రస్థాయిలో మండిపడ్డారు. 144 సెక్షన్ పేరుతో ఎందుకు వేధిస్తున్నారని నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కచ్చితంగా చంద్రబాబు వెంట రావులపాలెం వరకు వెళ్లి తీరుతామని తెలుగుదేశం పార్టీ నేతలు చెప్పారు. మరోవైపు రాజమండ్రి సెంట్రల్ జైలు సమీపంలో పోలీసులు కఠిన ఆంక్షలు విధించారు. కిలోమీటర్ మేర పోలీసుల ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. రోడ్డుకి అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేసి వాహనాల రాకపోకలను నిలిపివేశారు. టీడీపీ నేతలను అడగడుగునా పోలీసులు అడ్డుకున్నారు.

# హిరోషిమా కంటే 24 రెట్ల శక్తిమంతమైన అణుబాంబు!

రెండో ప్రపంచ యుద్ధం సమయంలో జపాన్‌లోని హిరోషిమా నగరంపై ప్రయోగించిన శక్తిమంతమైన అణుబాంబు వేల మందిని పొట్టనపెట్టుకోవడమే కాకుండా ఆ ప్రాంతాన్ని దశాబ్దాలపాటు కోలుకోనీయకుండా చేసింది.ప్రపంచ చరిత్రలోనే అత్యంత విధ్వంసకరమైన దాడిగా ఇది నిలిచింది. ఈ క్రమంలో అంతకంటే మరింత బలమైన అణుబాంబును తయారు చేసేందుకు అమెరికా సిద్ధమైంది. హిరోషిమాపై ప్రయోగించిన బాంబుతో పోలిస్తే 24 రెట్లు శక్తిమంతమైన అణుబాంబును తయారు చేసే యోచనలో ఉన్నట్లు పెంటగాన్ ప్రకటించింది.బీ61 కొత్త వేరియంట్ న్యూక్లియర్ గ్రావిటీ బాంబును తయారు చేయనున్నట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. బీ61-13 పేరుతో దీన్ని రూపొందించనుంది. నేషనల్ న్యూక్లియర్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్ సహకారంతో ఈ అణ్వాయుధాన్ని తయారు చేయనున్నట్లు పేర్కొంది. దీన్ని తయారు చేయాలనే నిర్ణయం ఒక్కసారిగా తీసుకోలేదని.. ప్రపంచవ్యాప్తంగా వేగంగా మారుతున్న భద్రతా పరిస్థితుల దృష్ట్యా దీని తయారీ అవసరమైందని తెలిపింది. ఇందుకు సంబంధించిన ఆమోదం, కేటాయింపు అంశం చట్టసభ ముందు పెండింగులో ఉన్నట్లు సమాచారం.నిరంతరం మారుతున్న ప్రపంచంలో అమెరికా మరింత శక్తిమంతంగా, సురక్షితంగా ఉండాలని కోరుకుంటున్నట్లు అమెరికా రక్షణశాఖ వెల్లడించింది. ఈ అణుబాంబుతో తమ దేశాన్ని సవాలు చేయాలనుకునే వారికి కష్టతరమే అవుతుందని పేర్కొంది. ఒకవైపు రష్యా దూకుడు, మరోవైపు 2030 నాటికి అణ్వాయుధాల సామర్థ్యాన్ని వెయ్యికిపైగా పెంచేందుకు చైనా సిద్ధమవుతోందనే వార్తల నేపథ్యంలో అమెరికా నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.రెండో ప్రపంచ యుద్ధ సమయంలో జపాన్‌లోని హిరోషిమాపై (1945 ఆగస్టులో) ప్రయోగించిన బాంబు సుమారు 15 కిలో టన్నుల శక్తిని విడుదల చేయగా.. నాగసాకిపై విడిచిన బాంబు సామర్థ్యం 25 కిలోటన్నులు.

మీడియాలో పోస్ట్ చేశారు.ఎంతో ఆనందంగా జరుపుకోవాలనుకున్న వివాహ వార్షికోత్సవ వేడుకల్లో తీరని మానసిక వేదనకు గురయ్యామంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో చివరకు ఎయిర్ కెనడా క్షమాపణ చెప్పింది.బ్రిటిష్ కొలంబియాకు చెందిన హార్డ్‌వేర్ సేల్స్‌మ్యాన్ రోడ్నీ హాడ్జిన్స్ స్పాస్టిక్ సెరిబ్రల్ పాల్సీ



సందర్భంగా విమానం ల్యాండ్ అయినప్పుడు మోటరైజ్డ్ వీల్‌చైర్ కావాలని అడిగాడు. అయితే విమానం మళ్లీ టేకాఫ్‌కు సిద్ధం కావడానికి ముందు వీల్‌చైర్‌ను ఎక్కించుకోవడానికి సమయం లేదని ఫ్లైట్ అటెండెంట్ దంపతులకు ఖరాఖండీగా చెప్పేశారు. పైగా దిగాలంటూ తొందరపెట్టారు. దీంతో రోడ్నీ భార్య అతడిని బలవంతంగా రెండు కాళ్లు పట్టి ఈడ్చుకుంటూ



వెళ్లాల్సి వచ్చింది. ఈ విషయాన్ని డీన్నా హాడ్జిన్స్ ఇటీవలి ఫేస్‌బుక్ పోస్ట్ చేశారు. అందరూ చూస్తూ ఉండగానే దాదాపు 12 లైన్లకు వరకూ భర్త వీపుమీద జరుగుతూ ఉంటే, తాను రెండు కాళ్లు పట్టుకుని ఈడ్చుకుంటూ వెళ్లాల్సి వచ్చిందని, దీంతో అతనికి వీపుపైన, కాళ్లకు గాయాలని చెప్పుకొచ్చారు. తనకూ వెన్నులో నొప్పి వచ్చిందని తెలిపారు. ఈ ఘటనలో శారీరక బాధలతో పోలిస్తే.. తన భర్త హక్కులకు భంగం కలగడమే కాకుండా, తమకు తీరని మానసిక వ్యథను మిగిల్చిందంటూ కన్నీంటి పర్యంతమయ్యారు. ఎనిమిదినెలలకు ప్లాన్ చేస్తున్న టూర్ అవమానకరంగా సాగిందని పేర్కొన్నారు. ఈ అమానుష ఘటనపై సోషల్ మీడియాలోఆగ్రహం వ్యక్త మైంది. దీంతో వెంటనే స్పందించిన ఎయిర్ కెనడా వారు హాడ్గిన్స్ దంపతులు క్షమాపణలు చెప్పి, తగిన నష్టపరిహారాన్ని కూడా అందించారు.

పరిహారంతో సరా...?: రోడ్నీ హాడ్జిన్స్ పరిహారంతో సమస్య పరిష్కారం కాదంటూ వికలాంగ ప్రయాణికుల పట్ల విమానయాన సంస్థ వ్యవహరించిన తీరుపై రోడ్నీ ఆగ్రహం వ్యక్తంచేశారు. తన లాంటి పరిస్థితి మరొకరికి రాకూడదనేదే తన తాపత్రయమని చెప్పారు.

అయితే 74 ఉద్యోగాలున్న భూపాలపల్లి జిల్లా నుంచి అతితక్కువ దరఖాస్తులు వచ్చాయి. మొత్తం మీద రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి 1,77,502 దరఖాస్తులు అందాయి. కొందరు అభ్యర్థులు తమ అర్హతను బట్టి రెండు, మూడు పోస్టులకు పోటీ పడతారు. 2017 టీఆర్‌టీతో పోల్చుకుంటే ఈ సారి దాదాపు లక్ష దరఖాస్తులు తగ్గాయి.

## క్రౌడ్ ఫండింగ్ వైపు కాంగ్రెస్ చూపు




న్యూ ఢిల్లీ, అక్టోబర్ 31ః దాదాపు పదేళ్లుగా కేంద్రంలో అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు నిధుల కొరతతో ఇబ్బంది పడుతున్నట్టు సమాచారం. సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నిధుల సమీకరణకు త్వరలో 'క్రౌడ్ ఫండింగ్'కు వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఏడీఆర్ గణాంకాల ప్రకారం కాంగ్రెస్ వద్ద రూ.805.68 కోట్ల నిధులుంటే బీజేపీ వద్ద రూ 6,046.81 కోట్లు ఉన్నాయి. హస్తం పార్టీకి అందుతున్న విరాళాలు తగ్గుముఖం పట్టాయి. బీజేపీకి అందిన కార్పొరేట్ విరాళాల మొత్తం- ఇతర అన్ని జాతీయ పార్టీలకు అందిన విరాళాల కంటే మూడు రెట్లు ఎక్కువ. ఈ పరిస్థితుల్లో ఐదు రాష్ట్రాల ఎన్నికల తర్వాత క్రౌడ్‌ఫండింగ్ ప్రచారం ప్రారంభించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.

## సీఎంపై మాజీ సీఎం కొడుకు పోటీ!



దుర్గ్, అక్టోబర్ 31 ఛత్తీస్‌గఢ్‌లోని దుర్గ్ జిల్లా పటాన్ శాసనసభ నియోజకవర్గంలో ఆసక్తి కర పోటీ జరగనుంది. ఇక్కడ ముఖ్యమంత్రి భూపేశ్ బఘేల్‌తో మాజీ సీఎం అజిత్ జోగి తనయు డు, జనతా కాంగ్రెస్ ఛత్తీస్‌గఢ్ (జే) అధ్యక్షుడు అమిత్ జోగి ఎన్నికల్లో తలపడనున్నారు. అమిత్ సోమవారం తన నామినేషన్ దాఖలు చేశారు. అవినీతిపై పోరాటంలో భాగంగానే పటాన్‌లో బరిలో దిగుతున్నానని ఆయన అన్నారు.

## ప్రభుత్వాలను పడగొట్టే ఉల్లి ఘాటు!



నిత్యావసరాల ధరలు పెరుగుదలకు ప్రభుత్వాలను నిందించటం సహజం. సాధారణ పరిస్థితులలో ధరల పెరుగుదల ప్రభావం ప్రభుత్వాలపై అంతగా ఉండదు. కానీ ఎన్నికల వేళ ధరలు పెరిగితే మాత్రం ఇబ్బందిగా పరిణమిస్తుంది. నవంబర్‌లో ఐదు రాష్ట్రాల శాసనసభలకు, వచ్చే సంవత్సరం ఏప్రిల్-మే నెలల్లో లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఉల్లి ఘాటు తప్పేలా లేదు. కొద్ది నెలల క్రితం ఉల్లి ధరలు ఆకాశాన్ని తాకి ఆ తర్వాత దిగి వచ్చాయి. ప్రజలు ఊపిరి పీల్చుకునే లోపే టమాటా ధరలు కొండెక్కాయి. ఎట్టకేలకు
అవి సాధారణ స్థాయికి చేరడంతో అంతా హమ్మయ్య అనుకున్నారు. ఇంతలోనే ఉల్లి ధరలు మళ్లీ ఆకాశం వంక చూస్తున్నాయి. దాంతో సామాన్య మధ్య తరగతి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఉల్లి ధరల సెగకు గతంలో మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ప్రజాగ్రహానికి గురైన విషయాన్ని ఎవరూ మర్చిపోలేదు. 2010లో ఉల్లి ధరలు బాగా పెరిగాయి. దీంతో అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం ఎగుమతులను నిలిపేసి దిగుమతి సుంకాలను తగ్గించింది. అయినప్పటికీ చిల్లర వ్యాపారులు ఉల్లి ధరలను పెంచి విక్రయించారు. మూడు సంవత్సరాల తర్వాత కూడా ప్రజలు ఈ విషయాన్ని మరచిపోలేదు. 2013 ఆగస్టులో జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ, రాజస్థాన్ రాష్ట్రాల్లో అధికారం కోల్పోయింది. దేశంలో స్వాతంత్ర్యానంతరం ఏర్పడిన తొలి కాంగ్రెసేతర
జనతా పార్టీ ప్రభుత్వం కూడా ఉల్లి ధరల ధాటికి 1980 సార్వత్రిక ఎన్నికల్లో పతనమైంది. అందుకే ఇప్పుడు ఉల్లి ఘాటు పెరగటంతో కమలదళాన్ని కలవరపడుతోంది. దేశంలో సగటు ఉల్లి చిల్లర ధరలు ఏకంగా 57 శాతం పెరగడంతో రిటైల్ మార్కెట్లలో కిలో ఉల్లిని పాతిక రూపాయలకు విక్రయించాలని కేంద్రం గత శుక్రవారం నిర్ణయించింది. వినియోగ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన సమాచారం ప్రకారం దేశంలో సగటున కిలో ఉల్లి ధర రూ.47కి చేరింది. గత సంవత్సరం ఇదే సమయంలో ఉల్లి ధర రూ.30 పలికింది. దేశ రాజధానిలో గత వారం ఉల్లిని రూ.40కి విక్రయించారు. అయితే ఈ పరిస్థితిని ప్రభుత్వం ముందే ఊహించి ఆగస్ట్ నుంచి ఉల్లిని కొనుగోలు చేసి నిల్వ చేసింది. ధరలు మరింత పెరగకుండా ఇప్పుడు రిటైల్ మార్కెట్లలో వినియోగదారులకు తక్కువ ధరకే వాటిని అందుబాటులో ఉంచినట్టు ప్రభుత్వం తెలిపింది. ఆగస్ట్ మధ్య నుంచి 1.7 లక్షల టన్నుల ఉల్లిని 22 రాష్ట్రాలలోని వేర్వేరు ప్రాంతాలలో నిల్వ చేసి ఉంచారు. ఆ నిల్వలను రిటైల్ మార్కెట్లలో ఎన్‌సీసీఎఫ్, నాఫెడ్ వంటి సహకార సంస్థలు, వాహనాల ద్వారా కిలో రూ.25కి సబ్సిడీ రేటుపై వినియోగదారులకు అందజేస్తున్నారు. రాజధాని ఢిల్లీలో కూడా సబ్సిడీ రేటుపై ఉల్లిని విక్రయిస్తున్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు ఆలస్యమైంది. దీంతో పంట ఆలస్యంగా చేతికి వచ్చింది. ఖరీఫ్ పంట ఇప్పటికే మార్కెట్‌కు చేరాల్సి ఉండగా ఇంకా రాలేదు. మరోవైపు నిల్వ చేసిన రబీ ఉల్లి నిల్వలు ఖాళీ అవుతున్నాయి. దీంతో సరఫరా పరిస్థితి సంక్లిష్టంగా మారింది. ఫలితంగా అటు హోల్‌సేల్ మార్కెట్‌లోనూ, ఇటు రిటైల్ మార్కెట్‌లోనూ ఉల్లి ధరలు పెరిగాయి. ఈ సంవత్సరం ఉల్లిని రెట్టింపు పరిమాణంలో నిల్వ చేశామని, దీనివల్ల దేశీయంగా ఉల్లి లభ్యత పెరిగి రాబోయే రోజుల్లో ధరలు అందుబాటులోకి వస్తాయని ప్రభుత్వం ఆశాభావంతో ఉంది.

## ప్రచారంలో తామే ముందు

**– నేడు బిజెపి అభ్యర్థుల ఫైనల్ : కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి హేయం**
**– : బిజెపి ఎంపి లక్ష్మణ్**



న్యూఢిల్లీ,అక్టోబర్31 : తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో తాము ముందున్నామని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ రేపు (బుధవారం) తెలంగాణ, రాజస్థాన్ అభ్యర్థుల లిస్ట్ ఫైనల్ చేస్తామని తెలిపారు. బీసీ సీఎం ప్రకటనపై అనూహ్య స్పందన వస్తోందన్నారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిపై దాడిని ఖండిస్తున్నామన్నారు. విచారణ జరిపించి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. భౌతిక దాడులను ఖండిస్తున్నామన్నారు. వివేక్ వెంకటస్వామిపై గత ఆరు నెలల నుంచి మీడియాలో ప్రచారం చేస్తున్నారని.. కానీ వివేక్ బీజేపీలో ఉంటారని స్పష్టం చేశారు. మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్‌గా ఉండి చక్కటి మ్యానిఫెస్టో ఇచ్చారన్నారు. ఆరు నెలలుగా వివేక్‌పై ప్రచారం జరుగుతూనే ఉందని.. వారు ఖండిస్తూనే ఉన్నారని తెలిపారు. కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి ఎందుకు మాట మార్చారో ఆయన్నే అడగాలన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విదేశాల నుంచి రాగానే .. ఎక్కడెక్కడ పోటీ అనేది స్పష్టత వస్తుందని తెలిపారు. తెలంగాణలో జనసేనతో పొత్తు ఉంటుందని మరోసారి చెప్పారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ నేతృత్వంలో బీజేపీని అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నాయని మండిపడ్డారు. మూడోసారి మోడీ పీఎం కాకుండా ఈ పార్టీలు కుట్ర చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ వ్యతిరేక ఓట్లల్లో చీలిక తెచ్చేందుకు కాంగ్రెస్‌ను బీఆర్ఎస్‌ను పావుగా వాడుకుంటోందని విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల డీఎన్ఏ ఒక్కటే అన్నారు. కుటుంబ వారసత్వ రాజకీయాలకు పర్యాయ పదాలు కాంగ్రెస్, బీఆర్ఎస్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు కలిసి గేమ్ ఆడుతున్నాయన్నారు. బీజేపీని బూచిగా చూపిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బీఆర్ఎస్‌కు వేసినట్లే అని అన్నారు. మతోన్మాద ఎంఐఎంకు పాలు పోయొద్దన్నారు. కాంగ్రెస్ కరెంట్ హామీలు ప్రజలను అంధకారంలోకి నెట్టేస్తున్నాయన్నారు. గ్యారంటీ లేని కాంగ్రెస్ 6 గ్యారంటీ లను చూసి మోసపోవద్దని సూచించారు. పదేళ్ల యూపీఏ పాలనలో భ్రష్టు పట్టించారని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ కర్ణాటక నుంచి తెలంగాణకు డబ్బులు తెస్తోందని ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు.

### పక్షపాతంగా వ్యవహరిస్తున్న పోలీసులు


సిద్దిపేట,అక్టోబర్31 : పోలీసులు పూర్తి పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం రఘునందన్ మాట్లాడుతూ "దుబ్బాక ఎన్నికలు ఇంత సెన్సిటివ్‌గా మారడానికి అక్కడ ప్రతిపక్ష ఎమ్మెల్యే ఉండటమే కారణం. బీఆర్ఎస్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడికి పాల్పడిన వ్యక్తి బీజేపీ మద్దతుదారుడిగా మీడియాలో, నాతో చాట్ చేసినట్లు సోషల్ మీడియాలో అవుతున్న ప్రచారంపై పోలీసులు స్పందించాలి.

## తెలంగాణలో నియోజకవర్గాల కథ కమామీషు!



హైదరాబాద్, అక్టోబర్ 31ః తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ నియోజకవర్గాలపై ప్రజల్లో ఆసక్తి పెరుగుతోంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు వేటికవే ప్రత్యేకమైనవి. అయితే మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఎక్కడ ఎక్కువ మంది ఓటర్లున్నారు? ఎక్కడ తక్కువ మంది ఉన్నారు? అనే విషయాలు ఆసక్తిని కలిగిస్తాయి. అక్టోబర్ 4న ఎలక్షన్ కమిషన్ వెల్లడించిన ఓటర్ల జాబితా ప్రకారం తెలంగాణలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,17,17,389. ఇందులో పురుషులు 1,58,71,493, మహిళలు1,58,43,339. అక్టోబర్ 30 వరకు ఓటర్ నమోదుకు అవకాశం ఉండడంతో ఓటర్ల సంఖ్యలో కొద్దిపాటి మార్పులు ఉండొచ్చు. తెలంగాణలో ఓటర్ల సంఖ్య పరంగా అతి పెద్ద అసెంబ్లీ నియోజకవర్గం శేరిలింగంపల్లి. ఓటర్ల సంఖ్యపరంగా అతి చిన్న నియోజకవర్గం భద్రాచలం.తెలంగాణలో ఎక్కువ మంది ఓటర్లున్న నియోజకవర్గమైన శేరిలింగంపల్లి రంగారెడ్డి జిల్లాలో ఉంది. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే ఉన్న ఈ శాసనసభ నియోజకవర్గంలో మొత్తం 6,98,079 మంది ఓటర్లున్నారు. ఇక్కడ పురుష ఓటర్లు 3,70,301 మంది, మహిళా ఓటర్ల సంఖ్య 3,27,636. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు 142 మంది ఉన్నారు. పెద్ద సంఖ్యలో ఓటర్లు ఉండడంతో 622 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు ఇక్కడ. నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ (డీలిమిటేషన్) తరువాత 2009లో కొత్తగా ఏర్పడిన ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం ఆరికపూడి గాంధీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2018 ఎన్నికలలో ఆయన టీఆర్ఎస్(ప్రస్తుతం బీఆర్ఎస్) నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఓటర్ల సంఖ్య ప్రకారం శేరిలింగంపల్లి తర్వాతి స్థానాల్లో కుత్బుల్లాపూర్, మేడ్చల్, ఎల్బీనగర్, రాజేంద్ర నగర్ ఉన్నాయి. కుత్బుల్లాపూర్‌లో 6,69,253 మంది, మేడ్చల్‌లో 5,95,382 మంది, ఎల్బీనగర్‌లో 5,66,814 మంది, రాజేంద్ర నగర్‌లో 5,52,363 మంది ఓటర్లు ఉన్నారు. మహేశ్వరంలో 5,17,241 మంది, ఉప్పల్‌లో 5,10,187 మంది ఓటర్లున్నారు. రాష్ట్రంలోని మరే అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఓటర్ల సంఖ్య 5 లక్షలు దాటలేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం(ఎస్టీ) నియోజకవర్గం ఓటర్ల సంఖ్య పరంగా తెలంగాణలోనే అత్యంత చిన్న అసెంబ్లీ నియోజకవర్గం. ఇక్కడ మొత్తం 1,45,964 మంది ఓటర్లు ఉన్నారు.అందులో 70,151 మంది పురుషులు, 75,909 మంది మహిళలు. ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఈ నియోజకవర్గంలో నలుగురున్నారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 176 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేస్తోంది. భద్రాచలం నుంచి ప్రస్తుతం పొడెం వీరయ్య ప్రాతినిధ్యం వహిస్తున్నారు. 2018 ఎన్నికలలో ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. భద్రాద్రి జిల్లాలోనే అశ్వారావుపేట(ఎస్సీ) నియోజకవర్గంలోనూ ఓటర్ల సంఖ్య తక్కువే.

## సెంబరు 31లోగా శివసేన ఎమ్మెల్యేల అనర్హతపై తేల్చాలన్న సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ, అక్టోబర్ 31 మహారాష్ట్రలో శివసేన (ఉద్ధవ్ ఠాక్రే, ఏక్‌నాథ్ శిందే) వర్గాలకు ఎమ్మెల్యేలు పరస్పరం దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై డిసెంబరు 31లోగా చెందిన నిర్ణయం తీ సుకోవాలని స్పీకర్ రాహుల్ నర్వేకర్‌ను సుప్రీంకోర్టు ఆదేశించింది. ఫిరాయిం పుల నిరోధం కోసం తీ సుకువచ్చిన రాజ్యాంగంలోని 10వ అధికరణం పవిత్రతను కాపాడాల్సిన అవసరాన్ని ఈ సందర్భం గా నొక్కి చెప్పింది. అనర్హత పిటిషన్లపై నిర్ణయాన్ని జాప్యం చేయడానికి.. విధానపర వివాదాల్లో చిక్కుకుపోవడాన్ని అనుమతించబోమని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. అదేవిధంగా అజిత్ పవార్ సహా తొమ్మిది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఎన్సీపీ దాఖలు చేసిన పిటిషన్‌ను వచ్చే ఏడాది జనవరి 31లోగా తేల్చాలని ధర్మాసనం ఆదేశించింది.

## ఇక ఆదాయం రాని డీసీసీబీలు మూత



మంబయి, అక్టోబర్ 31ః కేంద్ర బ్యాంకు అనుమతి అవసరం లేకుం డానే.. పెద్దగా ఆదా యం రాని తమ శాఖలను మూసివే యడానికి జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ)లకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) సోమ వారం ఆమోదముద్ర వేసిం ది. అయితే అందుకు సంబంధిత రాష్ట్రానికి చెందిన రిజిస్ట్రార్ ఆఫ్ కోఆపరేటివ్ సొసైటీస్ నుంచి ఆమోదం ఉండాలని పేర్కొంది. శా ఖల మూత నిర్ణయానికి ముందు సంబంధిత అన్ని అంశాలను పరిశీలించాలని, బోర్డు సమావేశ వివ రాలను సరైన పద్ధతిలో రికార్డు చేయాల్సి ఉంటుందని ఆర్‌బీఐ తెలిపింది. 'అందరు డిపాజిటర్లు /క్ల యింట్లకు రెండు నెలల ముందుగానే నోటీసులు ఇవ్వడంతో పాటు.. ప్రముఖ స్థానిక వార్తాపత్రికల్లో ప్రకటనలు ఇవ్వాలని' స్పష్టం చేసింది. అదే సమయంలో ఆర్‌బీఐ ప్రాంతీయ కార్యాలయం నుంచి సదరు మూతపడ్డ శాఖ పొందిన ఒరిజినల్ లైసెన్సును డీసీసీబీ తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. ఒక వేళ ఆర్‌బీఐ ఏవైనా ఆంక్షలు విధించిన పక్షంలో.. శాఖల మూసివేతకు డీసీసీబీలకు అనుమతి ఉండదని స్పష్టం చేసింది. సహకార బ్యాంకుల పేరు మార్పునకు పాటించాల్సిన నిబంధనలను మరో సర్క్యులర్‌లో ఆర్‌బీఐ తెలిపింది.




హైదరాబాద్ యదార్థవాది ప్రతినిధికాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై వినూత్న ప్రచారాన్ని ప్రారంభించిన ప్రజలు సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ అవినీతిని ఎండగడుతూ ప్రత్యేక కాళేశ్వరం ఏటీఎంలను హైదరాబాద్ లోని పలు ప్రాంతాలలో ఆవిష్కరించారు కాళేశ్వరం ప్రాజెక్ట్ నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష కోట్ల రూపాయలను ఎలా దుర్వినియోగం చేసిందో తెలియజేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు చెందిన మేడిగడ్డ బ్యారేజీ వద్ద ఇటీవల పిల్లర్లు కుంగిపోయాయిన విషయం తెలిసినదే.. సుమరు లక్ష కోట్ల రూపాయలతో ప్రాజెక్టు కట్టిన నాలుగు సంవత్సరాలకే పిల్లర్లు కుంగిపోవడంపై ప్రజల నుండి పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అయ్యాయి. కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంగా మార్చుకుని కేసీఆర్ కుటుంబం సభ్యులు అవినీతికి పాల్పడ్డారని పలు పార్టీల రాష్ట్ర, జాతీయ నేతలు అనేక సార్లు విమర్శించారు.. కోట్ల రూపాయల అవినీతిని ఎత్తిచూపేలా, ఏటీఎం నుండి లక్ష కోట్ల రూపాయల నోటు బయటికి రావడం అందరినీ ఆకర్షిస్తోంది. ఏటీఎంపై సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎంపీ సంతోష్ రావు ఫోటోలు పొందుపరిచారు ఈ ఏటీఎంలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి...

# ఎమ్మెల్యే అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు ఖరారు

- ఎమ్మెల్యే అభ్యర్థులు ఎన్నికల ఖర్చు
- గరిష్ఠంగా చేయాల్సిన వ్యయం 40 లక్షలే..
- చికెన్ బిర్యానీ 140, మటన్ బిర్యానీ 180లే..
- జాబితా విడుదల చేసిన జిల్లా ఎన్నికల అధికారి..



సిరిసిల్ల యదార్థవాది ప్రతినిదిఅసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అభ్యర్థుల ప్రచార ఖర్చులను ఎన్నికల అధికారులు ఖరారు చేసింది. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ నేతృత్వంలో కమిటీ

దేనికి ఎంత వ్యయం చేయాలో సూచించింది. అభ్యర్థులు గతంలో తమ ఖర్చులను తక్కువగా చూపించే వారు. ఈ సారి ఎన్నికల అధికారులే ధరల జాబితాను రెడీ చేశారు. దాని ప్రకారం ఎన్నికల వ్యయాన్ని లెక్కించనున్నారు. నీళ్ల ప్యాకెట్ నుంచి సభలు, సమావేశాలు ఏర్పాటు చేసే హోర్డింగ్స్, బెలూన్స్, ఎల్ఈడీ తెరలకు సైతం ధరలను నిర్ణయించారు. ఈసారి ఎన్నికల వ్యయాన్ని కూడా ఈసీ పెంచింది. అభ్యర్థి ఖర్చుల వ్యయం గరిష్ఠంగా రూ.28 లక్షలు ఉండగా, ఈసారి రూ.40 లక్షలు చేసింది..

## సిద్దిపేటలో ఏ మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతారు

సిద్దిపేట,అక్టోబర్31చేసింది చెపుదాం.. సిద్దిపేట ప్రజల గౌరవాన్ని నిలబెడుదాం. ప్రజలు కోరే అభివృద్ధి చేసుకున్నాం. ప్రేమతో ప్రజలను ఓటు అడిగి మేనిఫెస్టోను' వివరించాలని వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గం స్థాయి కార్యకర్తల సమావేశంలో పాల్గొని మంత్రి మాట్లాడారు. అభివృద్ధి అంటే సిద్దిపేట నేనా అన్న ప్రతిపక్షాలు ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతాయని ప్రశ్నించారు. అభివృద్ధిని ఓర్వ లేని మీకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. సిద్దిపేటలో మనకు ఏపార్టీ తో పోటీ లేదు. మనకు మనకే పోటీ అని స్పష్టం చేశారు. మండలం మండలం పోటీ పడండి. ఎక్కువ శాతం తెచ్చుకున్న మండలానికి బహుమతి ఇస్తానని తెలిపారు. సిద్దిపేట అభివృద్ధిని చూసి నేర్చుకునేలా చేసినం. సిద్దిపేట కార్యకర్తలకు ఎమ్మెల్యే, కార్యకర్త అనుబంధం కాదు. కుటుంబ అనుబంధం మనదని పేర్కొన్నారు. ప్రభాకరన్నకు అండగా ఉందాం. దుబ్బాక గెలుపు బాధ్యత మనపై ఉందని చెప్పారు. ఎవరికి ఆపద వచ్చినా కలిసి ఉన్నాం. కష్టపడి అభివృద్ధి చేసుకున్నాం. సిద్దిపేట అభివృద్ధి అడ్డుకున్న వాళ్లకు ఇక్కడ ఓటు అడిగే హక్కు లేదన్నారు. కేసీఆర్ పాలనలో సంక్షేమ ఫలాలు అందని ఇల్లే లేదు. ప్రభుత్వం అందిస్తున్న అన్ని పథకాలను ప్రజలకు గుర్తు చేయాలన్నారు. కర్ణాటకలో 5 గంటలు కరెంట్ ఇస్తున్నామని డీకే శివ కుమార్ చెప్పారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇక్కడా 5 గంటల కరెంట్ ఇస్తారని హెచ్చరించారు. మీరు నేను వేరు కాదు. మీ గౌరవం పెరిగితే, నా గౌరవం పెరిగినట్టే. సిద్దిపేట అంటే ఎంతో పేరు ఉంది. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పై ఉందన్నారు.



ప్రజా నాయకుడు చంద్రబాబు నాయుడు పై అక్రమంగా కేసులు బనాయించి జైల్లో పెట్టి జగన్ మోహన్ రెడ్డి సాధించింది ఏమీ లేదని టీడీపీ గుంటూరు జిల్లా యస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మేడా రామకృష్ణ ధ్వజమెత్తారు. 74 ఏళ్ల చంద్రబాబు గారికి అనారోగ్యంతో ఉన్న ఏమార్చే మాటలు తప్పుడు నివేదికలతో కనీసం మధ్యంతర బెయిల్ కూడా రాకుండా చేయాలని వైసిపి పన్నిన కుట్రలు పారలేదని ప్రజలు చంద్రబాబు గారి ఆరోగ్యం బాగుండాలని సంక్షేమం కోసం చేసిన పూజలు ఫలించాయి భగవంతుడు ప్రజల ఆశీస్సులు చంద్రబాబు గారికి ఎల్లప్పుడూ ఉంటాయన్నారు.
చంద్రబాబు నాయుడు గారికి సంపూర్ణ ఆరోగ్యం కలగాలి. గౌరవ హైకోర్టు ద్వారా మధ్యంతర బెయిల్ లభించడం సంతోషకరం. సంపూర్ణ ఆరోగ్యంతో.. ఇనుమడించిన ఉత్సాహంతో ప్రజా సేవకు పునరంకితం కావాలని మేడా రామకృష్ణ ఆకాంక్షిస్తున్నారన్నారు.
ఎఫ్ఐఆర్ లో పేరు లేకపోయినప్పటికీ గతంలో ఉన్న పాత కేసులో చంద్రబాబునాయుడు గారిని అక్రమంగా ఇరికించి,శునకా ఆనందం పొందిన జగన్ రెడ్డి 52 రోజులు ఆయన్ను మానసికంగా హింసించాలని, ఆరోగ్యపరంగా దెబ్బతీయాలని కుట్ర పన్నడం జడ్జిలకు అర్థమైంది అన్నారు.ఈ కుట్రను గమనించి చంద్రబాబునాయుడు గారికి బెయిలు మంజూరు చేశారని, చంద్రబాబునాయుడు గారు పులిలా బయటకు వచ్చి మరల రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి అక్రమాల మీద పోరాడుతారని తెలిపారు. ఎన్ని అబద్ధాలు ఆరోపణలు చేసిన రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల ప్రకారం ఎట్టకేలకు న్యాయమే గెలుస్తుందని తెలిపారు. చంద్రబాబునాయుడు గారు బయటకు వచ్చేవరకు 52 రోజులు అవిశ్రాంతంగా పోరాటం చేశామని, ఆ పోరాటంలో భాగస్వాములైన ప్రతి కార్యకర్తలకు పేరు పేరునా ధన్యవాదాలు అన్నారు.

## చంద్రబాబుకు బెయిల్ పై హర్షం, బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్న టిడిపి నేతలు.



ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 31, : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నాలుగు వారాలపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఎమ్మిగనూరు నియోజకవర్గ టిడిపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మాజీ కేంద్రమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం టిడిపి నేతలు గాంధీ సర్కిల్ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత , బాబాసాహెబ్ డా.బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విగ్రహం ఎదుట పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపు కున్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ సాగునీటి ప్రాజెక్టులు, మద్యం కుంభకోణం, ఇసుక దందా వంటి వాటిపై చంద్రబాబు పోరాటం ప్రారంభించగానే ప్రజల నుండి వస్తున్న స్పందన చూసి ఓర్వలేక కక్షపూరితంగా జగన్ సర్కారు తప్పుడు కేసులు బనాయించి జైలులో నిర్బంధించా రని ఆవేదన చెందారు. నిజమే గెలిచిందని, ఎప్పటికీ నిజమే గెలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోట్ల టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనే యులు, కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి కురువ సాధిక కమిటీ సభ్యులు అడ్వకేట్ కే.టి. మల్లికార్జున, నందవరం మండలం టిడిపి నాయకులు ముగతి వీరారెడ్డి, ఎమ్మిగనూరు మండలం టిడిపి నాయకులు బనవాసి శ్రీకాంత్ రెడ్డి, మాసుమాన్ దొడ్డి బోయ శ్రీనివాసులు, గుడికల్లు కోలంట్ల బోయ నాగరాజు, పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు కె. యం.డి. అబ్దుల్ జబ్బర్, గోరా బాషా, ఆఫ్ఘాన్ వలిభాష, జోహార్ అబ్బాస్, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు రోజా ఆర్ట్స్ ఉసేని, దర్జీ మోషన్న, అల్వాల ప్రసాద్, యస్.సాల్మన్, జాలవాడి ఏసన్న, వన్నెల మోష తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంటికి తెలపాలి

-జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమం లో జి. కేశన్న




ఎమ్మిగనూరు టౌన్, అక్టోబర్ 31,ఎమ్మిగనూరు పట్టణంలో మంగళవారం కుర్ణీ కళ్యాణ మండపంలో స్థానిక శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు మండల స్థాయి ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు మండల పరిషత్ అధ్యక్షులు జి. కేశన్న మాట్లాడుతూ పార్టీ ముఖ్య నేతలతో ప్రతి గ్రామాన్నికి వెళ్ళి ఆ గ్రామ నాయకులు, సచివాలయ కన్వీనర్స్, గృహసారథలు, వాలంటీర్స్, కార్యకర్తల సమన్వ యంతో ఇంటింటిని దర్శించి జగనన్న ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను, చేస్తున్న అభివృద్ధిని వివరించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి నియోజకవర్గ సీనియర్ నాయకుడు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దేశంలో ఎక్కడ లేని విధంగా సరికొత్త పరిపాలన విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ప్రతి వైకాపా కార్యకర్త ఆ గ్రామంలోని ప్రతి ఇంటిని తట్టి, ఆ కుటుంబ సభ్యులకి జగనన్న అందించే సంక్షేమ పథకాల ద్వారా పొందే ప్రయోజనాలను వివరించాలని కోరారు. పార్టీ ఆదేశాలనుసారం ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వైకాపా కుటుంబ సభ్యులందరము ఏకథాటి మీదకు వచ్చి, వచ్చే ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గంలో వైకాపా జెండా ఎగవేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి, జెడ్పీటీసీ, ఎంపీపీ, జేసిఎస్ మండల కన్వీనర్, మండల నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు పాల్గొన్నారు.



కర్నూలు, అక్టోబరు, 31 : మాతృ మరణాలు సంభవించకూడదని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన వైద్యాధికారులను ఆదేశించారు.మంగళవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలోని ధన్వంతరి సమావేశ మందిరంలో ఈ ఏడాది సంభవించిన మాతృ మరణాలపై వైద్యాధికారులు, ఆశా,ఏఎన్ఎంల తో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాతృ మరణాలు సంభవించకుండా వైద్యాధికారులు, వైద్య సిబ్బంది గట్టి చర్యలు చేపట్టాలన్నారు.. ఆశ, ఏఎన్ఎంల ద్వారా ప్రసవానికి,ప్రసవానికి మధ్య సరైన సమయం ఉండే విధంగా అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓను ఆదేశించారు. అంతేకాకుండా ఆశ, ఏఎన్ఎంలు వారి పరిధిలో ఉన్న ఇళ్లల్లో ఉన్న గర్భిణీ స్త్రీలను రిజిస్టర్ చేయాలని ఆదేశించారు. వైద్యం కోసం వచ్చే పేదలకు సకాలంలో స్పందించి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ డాక్టర్లకు సూచించారు..ప్రాణం చాలా విలువైనదని, స్పందించని వైద్యులు, సక్రమంగా పని చేయని వైద్య సిబ్బంది పై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు .సమావేశంలో డిఎంహెచ్ఓ రామ గిడ్డయ్య, డిసిహెచ్ఎస్ మాధవి, ఐసిడిఎస్ పిడి వెంకట లక్ష్మమ్మ, డిఐఓ ప్రవీణ్ కుమార్, పీహెచ్సీ,ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వైద్యులు, ఆశా, ఏ ఎన్ ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టిన మునిసిపల్ కమీషనర్ ఎన్ గంగిరెడ్డి



ఎమ్మిగనూరు అక్టోబర్ 31నవంబరు 5 వ తేదీ నాటికి టిబిపి ఎల్ ఎల్ సి కాలువ నీటి సరఫరా నిలుపుదల చేస్తున్నందున ఎమ్మిగనూరు పట్టణ ప్రజలకు ఎద్దడి లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శాసన సభ్యులు కె. చెన్నకేశవ రెడ్డి ఆదేశాల మేరకు ముందస్తు చర్యగా నీటి సరఫరా నిమిత్తం మంగళవారం ఎమ్మిగనూరు మునిసిపల్ కమీషనర్ ఎన్ గంగిరెడ్డి గురురాఘవేంద్ర ప్రాజెక్టు ఈ ఈ మురళి, ఎల్ ఎల్ సి ప్రాజెక్టు ఈ ఈ. శైలేష్ జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి, పట్టణమునకు త్రాగునీటి నిలువ కొరకు అవసరమయిన నీటిని పులికనుమ రిజర్వాయర్ నందు వాటర్ స్టోరేజ్ చేయుటకు చర్యలు తీసుకు న్నారు.ఈ కార్యక్రమం లో డి. ఈ. ఈ. మనోహర్ రెడ్డి , ఏ ఈ లు పాల్గొన్నారు.

## కార్మికులకు అండ ఏఐటియుసి జెండా

-ఏఐటియుసి జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య



పత్తికొండ కార్మికులకు అండ ఏఐటీయసీ జెండా అని ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణ య్య పేర్కొన్నారు. మంగళవారం ఏఐటీయూసీ 104వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పత్తికొండలో ఘనంగా నిర్వహిం చారు. అంబేద్కర్ సర్కిల్ కూడలిలో ఏఐటీయూసీ పతాకాన్ని కృష్ణయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికై ఏఐటియుసి నేతృత్వంలో అనేక ఉద్యమాలు చేపట్టడం జరిగిందన్నారు.కార్మికులకు పనిగంటలు తగ్గించాలని, సుప్రీంకోర్టు తీర్పుకు ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, సిపిఐ దేవనకొండ మండల కార్యదర్శి నరసారావు, జిల్లా సమితి సభ్యులు కారన్న, ఏఐటీయూసీ నాయకులు మాదన్న, రామచంద్ర, హమాలి యూనియన్, ఆటో యూనియన్ నాయకులు, చిరు వ్యాపారస్తుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు శ్రీ రామ్ నగర్ లో జగనన్న ఆరోగ్య సురక్ష



కర్నూలు : స్థానిక కర్నూలు, శ్రీ రామ్ నగర్ 24 వ వార్డ్ 60 వ సచివాలయం పరిధి లో మాస్టర్స్ అకాడమీ ప్రాం గణం లో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ నిర్వహించడం జరిగింది. గత నెలలో సచివాల యం ఏఎ న్ఎం, వాలంటీర్లు, జిఎన్ఎమ్ లు కలిసి ఇంటింటికి తిరిగి 7 రకాల పరీక్షలు ఉచితంగా చేసి వారికి టోకెన్లు జారీ చేయడం జరిగింది. ఈ క్రమంలో సుమారు 443 టోకెన్ల తో స్థానిక ప్రజలు ఈ జగనన్న ఆరోగ్య సురక్ష లో పాల్గొని మెరుగైన పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వారికి ప్రత్యేక వైద్య నిపుణులు వారికి తగిన ఖరీదైన మందులు ఉచితంగా ఇవ్వడమైనది. జగనన్న ఆరోగ్య సురక్ష లో కంటి పరీక్షలు ఉచితంగా చేసి వారికి
సరైన కంటి అద్దాలు ఉచితంగా ఇచ్చారు.ముగ్గురికి ప్రభుత్వ సర్వజన వైద్య శాల కు రెఫర్ చేశారని మెడికల్ ఆఫీసర్ తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు వైయస్సార్ సేవాదళ్ జిల్లా అధ్యక్షులు మరియు పార్టీ క్లస్టర్ అధ్యక్షులు కేదార్ నాథ్, కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి మైనారిటీ మరియు కన్వీనర్ ఆసిఫ్ సయ్యద్, కన్వీనర్లు అర్చున్, సుచరిత, మెడికల్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, జిఎన్ఎమ్ లు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది, అంగన్వాడి ఆశా వర్కర్స్ మరియు డాక్టర్ గోపి, ఆదిశేషు, వసంత్, తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం నూతన కలెక్టరేట్ లో వినూత్నంగా ప్రభుత్వ సిబ్బందికి నవంబర్ 30న ఓటు వేయాలని ప్రత్యేకంగా రూపొందించిన బ్యాడ్జీలు, ప్రభుత్వ వాహనాలకు స్టిక్కర్లు కలెక్టర్ స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలతో పోల్చితే, పట్టణ ప్రాంతంలో పోలింగ్ శాతం తక్కువగా ఉంటుందని, 70 శాతం పోలింగ్ పట్టణంలో జరిగిందని, పోలింగ్ శాతం పట్టణ ప్రాంతాల్లో పెంచాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువగా పట్టణ ప్రాంతాల్లో వున్నారు కావున వారికి పోలింగ్ తేదీతో ఓటు వేయాలని స్ఫూర్తి కలిగేలా వుంటుందని, దానిని చూసి వరకు ఇట్టి బ్యాడ్జీలు ధరించాలని, తమ వాహనాలపై స్టిక్కర్లు ప్రదర్శించాలని అన్నారు. ద్విచక్రవాహనాలకు స్టిక్కర్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా కుల, మత, ప్రాంత, లింగ, జాతి, భాష అనే బేధం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులందరికి ఓటు హక్కు కల్పించారన్నారు. ప్రతి ఒక్కరు తమ ఓటును ప్రలోభాలకు గురికాకుండా నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ప్రజాస్వామ్య బలోపేతం ప్రతిఒక్కరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు.




ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా స్వీప్ నోడల్ అధికారి శ్రీరామ్, సిపిఓ ఏ. శ్రీనివాస్, జిల్లా కోశాధికారి వి. సత్యనారాయణ, జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయ వంతం చేయండి

## బిఆర్ఎస్ పార్టీ త్రీ టౌన్ సన్నాహక సమావేశంలో గుండాల కృష్ణ

ఖమ్మం

స్థానిక బిఆర్ఎస్ అసెంబ్లీ నియోజక వర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ నవంబర్ అయిదు న నగరంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరవు తున్నారని, దీనిని విజయ వంతం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆపార్టీ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వ య కర్త గుండాల కృష్ణ కోరారు.ప్రజా ఆశీర్వాద సభ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం త్రీ టౌన్ కార్పొరేటర్ల, ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం స్థానికంగా జరిగింది.ఈ సమావేశం లో కృష్ణ ముఖ్య అతిథి గా పాల్గొని మాట్లాడారు. ప్రస్తుతం గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి సాధించిన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందేందుకు ప్రజలు పార్టీ ఎం.ఎల్.ఎ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.దీనికోసం పార్టీ శ్రేణులు దశాబ్ద కాలంగా జరిగిన అభివృద్ధిని, ప్రస్తుత ఎన్నికల మ్యానిఫెస్టో లో ప్రకటించిన పదకాలను ప్రజల్లో కి తీసుకునివెళ్ళి విస్తృతం గా ప్రచారం చేయాలని సూచించారు. దీనిలో భాగం గా ఖమ్మం నియోజక వర్గం లో జరిగిన అభివృద్ధి ని కూడా వివరిస్తూ పార్టీ ఖమ్మం నియోజక వర్గ ఎం.ఎల్. ఎ. అభ్యర్థి పువ్వాడ అజయ్ విజయానికి కృషి చేయాలన్నారు.కాగా ప్రజా



ఆశీర్వాద సభకు త్రీ టౌన్ ప్రాంతం నుండి ఇరవై వేల మంది ప్రజలను హాజరుపర్చే%శీ%దుకు సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు, మెంతుల శ్రీశైల ం,తోట రామారావు,పసుమర్తి రాంమోహ న్, మాటేటి నాగేశ్వర రావు, కన్నం ప్రసన్న కృష్ణ,పాలడుగు పాపారావు,ద నాల శ్రీకాంత్, రుద్రగాని ఉపేందర్,తోట వీరభద్రం,గజ్జెల వెంకన్న,యర్రా అప్పా రావు, దొన్వాన్ రవి,ముక్కాల రాజేష్, దండగల రాంబాబు, బోజెడ్ల రాంమో హన్ తదితరులు పాల్గొన్నారు.


# పువ్వాడ గెలుపు ను కాంక్షిస్తూ ఆర్జేసి కృష్ణ విస్తృత ప్రచారం



ఖమ్మం :: బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నియోజక వర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం కార్పొరేషన్ పరిధి లోని 32వ డివిజన్ కార్పొరేటర్ దోన్వాన్ సరస్వతి,పార్టీ 27వ డివిజన్ ఇంచార్జి పాలడుగు పాపారావు,29వ డివిజన్ అధ్యక్షులు యర్రా అప్పారావు ల ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల ప్రచారం లో ఆపార్టీ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ మంగళ వారం ముఖ్య అతిథి గా పాల్గొని ఇంటింటికీ తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖమ్మం నియోజక వర్గ అభివృద్ధి కొనసాగేందుకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న అజయ్ కుమార్ ని అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ప్రజల సంక్షేమం కోసం కారు గుర్తుకు ఓటు వేసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని గుర్తును చూపిస్తూ అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు నన్నే పఠాన్, సూరేపల్లి ఉపేందర్, తిరుపతయ్య,మస్తాన్,ఆయా డివిజన్ల నాయకులు కూచిపూడి కిషోర్, నామవరపు ఈశ్వర్, నామవరపు సతీష్, డుంగ్రోత్ నాగన్న,దొన్వాన్ శ్రీను,మంగా రావు, పల్లి ఉపేందర్, కనపర్తి బాబు, ఉదయ్, లాలు, నాగేశ్వరరావు, మాతంగి అనీల్, బాసా సైదులు,ధర్మారపు వెంకన్న, కంచిపోగు అశోక్, నారపోగు వెంకటేష్, అద్దంకి శివ,ఎస్. కె.బడే సాహెబ్,ఎస్. కె.హుస్సేన్ సాహెబ్, తాళ్ళ కృష్ణ, పాక సాయి కుమార్, బండి వెంకట్, బాబూ రావు, లతో పాటు ఆయా డివిజన్ల కార్యకర్త లు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ కు ఎంపికైన ఆర్జేసి విద్యార్థులు

## - అభినందించిన కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ



ఖమ్మం

ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన కానిస్టేబుల్ పోస్టుల సెలక్షన్ లో ఖమ్మం నగరం లోని ఆర్జేసి కళాశాల విద్యార్థులు 12 మంది ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాల నుండి 2023 సంవత్సరంలో 12 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అన్నారు.తమ కళాశాల లో విద్య తో పాటు విద్యార్థులకు ఆసక్తి గల రంగాల్లో వారికి తర్ఫీదు నిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.కళాశాల లో ఎన్.సి.సి.లో శిక్షణ ఇవ్వడం కూడా విద్యార్థులు పోలీసు ఉద్యోగాలు సాధించటానికి ఒక కారణం అన్నారు.దీనిలో భాగంగా నే ఇప్పటికే పలువురు విద్యార్థులు సైంటిస్టులు గా, ప్రభుత్వ అధికారులు గా, క్రీడాకారులు గా, కళాకారులుగా,వివిధ రంగాల్లో ఉద్యోగులుగా స్థిరపడినట్లు వివరించారు. భవిష్యత్ లోనూ ఇదే ఒరవడి కొనసాగించేందుకు యాజమాన్యం అన్ని రకాల చర్యలు తీసుకుందని వెల్లడించారు.కాగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను ఆయన మంగళవారం అభినందించారు.ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ. లింగయ్య పాల్గొన్నారు



ఖమ్మం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా త్రి వేణి పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తో కలిసి పటేల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ భారతదేశ ఐక్యతకు సంస్థానాలు భారతదేశంలో విలీనం అవ్వడానికి ఉక్కు హృదయం కలిగిన దృఢ సంకల్ప నియతుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎంతో కృషి చేశారని అన్నారు పటేల్ జీవనం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని దృఢ సంకల్పాన్ని నిరంతర పరిశ్రమను లక్ష్య సిద్ధి వరకు కొనసాగించడం పటేల్ నుంచి నేర్చుకోవాలని ప్రిన్సిపల్ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు , పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీ కృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రమణగుట్ట ప్రాంతం కరాటే వేణు ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

## హాజరైన మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



ఖమ్మం

ఖమ్మం నగరంలో రమణగుట్ట ప్రాంతం కరాటే వేణు ఆధ్వర్యంలో తుమ్మల నాగేశ్వరావు గెలుపును ఆకాంక్షిస్తూ ఆత్మీయ సమ్మేళన్నాని మంగళవారం ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు హాజరై మాట్లాడారు . గతంలో ఈ డివిజన్ ను ఎంతో అభివృద్ధి చేశాను మరల అవకాశం ఇమ్మని కోరారు . మరింతగా అభివృద్ధి చేసి డివిజన్ సమస్యలను పరిష్కరిస్తానన్నారు . ఓటు అనే ఆయుధానికి ఉపయోగిం చుకుని ప్రజలే అభివృద్ధి పథంలో నడవాలని సూచించారు . అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు పథాకాలు గురించి వివరించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ , జావీద్ , కమర్తపు మురళి , 58వ డివిజన్ నాయకులు సాయి , నాగరాజు , భీమరాజు , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు . ఈ కార్యక్రమానికి సహకరించి విజయవంతం చేసిన పెద్దలకు , మహిళలకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .


# డాక్టరేట్ పట్టా పొందిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



అచ్చంపేట

ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో మంగళవారం జరిగిన 83వ స్నాతకోత్సవంలో యూనివర్సిటీ చాన్సులర్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళసై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు డాక్టరేట్ పట్టా అందజేశారు.న్యాయశాస్త్రంలో డాక్టర్ ఎన్. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో భారతదేశంలో శాసన సభ్యుల శాసన అధికారాలు %--% వాటిపై న్యాయ సమీక్ష" అనే అంశంపై పరిశోధన చేసి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన అడోబ్ కంపెనీ సీఈవో శాంతన్ నారాయణ్ చేతుల మీదుగా ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పట్టాను పొందడం మన నల్లమలకు గర్వకారణం అని చెప్పక తప్పదు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా శాంతన్ నారాయణ్, ఉస్మానియా యూనివర్సిటీ వైస్ చాన్సులర్ రవీందర్ కుమార్,ఉస్మానియా యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్రాములు గారు, తడితరులు పాల్గొన్నారు.

అవినీతిని ఎవరూ సమర్థించడం లేదు. అలాగే రాజకీయ అవినీతే దేశంలో వేళ్లూనుకుంది. తెలంగాణలో కెసిఆర్ అవినీతి గురించి మాట్లాడుతున్న బిజెపి వారు ఒక్క ఆధారం కూడా చూపడంలేదు. అలాగే కేసు పెట్టడంలేదు. ఎన్నికల్లో లబ్ధికోసం మాట్లాడుతున్నారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ విషయంలో మాత్రం దూకుడు ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే సిబిఐ విచారణకు హాజరయ్యా రు. తాజాగా ఇడి నోటీసులు ఇచ్చింది. కవిత విషయంలో కొండంత రాగం తీసి..అన్నట్లుగా తయారయ్యింది. ఇలా కేసులన్నీ వేధింపుల కోసమేనా..ఏమైనా



తేల్చేది ఉందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. ఎన్నికల ముందు అవినీతి గురించి మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం లేదా నేతలు..అవినీతి కేసులను నిగ్గదీయాలి. నిజాలు రాబట్టాలి. దర్యాప్తు సంస్థలను పటిష్టం చేసి వాటి పనితీరును మెరుగు పర్చాలి. ఏ ఒక్క కేసులో అయినా నిజాలు రాబట్టగలిగి..ఏ ఒక్క రాజకీయ నేత అవినీతిని అయినా పట్టుకోగలిగితే ప్రజలు హర్షిస్తారు. కానీ రాజకీయాల కోసం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారన్న రాజకీయ పార్టీల ఆరోపణలు ప్రజల్లో నాటుకుపోకుండా చూసుకోవాలి. యూపీఏ సర్కార్‌ను అట్టుడికించిన 2జి స్పెక్ట్రమ్ కుంభకోణంలో రూ. 1.76 లక్షల కోట్ల అవినీతి జరిగిందని అప్పట్లో ప్రచారం చేశారు. కాగ్ దీనిపై నివేదిక ఇచ్చింది. చివరకు అసలు కుంభకోణమే లేదని, ప్రభుత్వానికి నష్టం సంభవించలేదని సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిబిఐ నిర్వహించిన దర్యాప్తు తేల్చి చెప్పింది. ఇలా చేయడం దేశాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించడం తప్ప మరోటి కాదు. మోదీ సారథ్యంలోని బీజేపీ అవినీతిని ఒక ప్రచరా అంశంగా మార్చి ఎన్నికల్లో లబ్ది పొందేందుకు కుట్రలు చేస్తోందని రాజకీయ పార్టీలు బహిరగంగ విమర్శలు చేస్తున్నారు. ఒక అవినీతి గురించి న్యాయస్థానాలు తేల్చే లోపు వ్యక్తులకు, వ్యవస్థలకు తీరని నష్టం జరుగుతుందన్నది కూడా గమనించాలి. రాజకీయ లబ్ది చేకూరాక అవినీతి తెర మరుగున పడుతుందన్న వాదనలు ఉన్నాయి. తెలంగాణలో ఎమ్మెల్యేల కొనుగోలు అంటూ డ్రామాలకు తెరలేపారు. కవిత లిక్కర్ కుంభకోణం అంటూ ప్రచారం చేశారు. ఇదంతా ప్రజలను తప్పుదోవ పట్టించే యత్నాలు తప్ప మరోటి కాదు. నిజంగానే ఇందులో దమ్ము ఉంటే దర్యాప్తు సంస్థలు ఎందుకు నిజాలు వెలికి తీయడం లేదన్నది గమనించాలి. రాజకీయ నాయకుల అవినీతిని దర్యాప్తు సంస్థలు, న్యాయస్థానాలు నిష్పక్షపాతంగా శోధించి, విచారించిన సందర్భాలు లేవు. అనేక కేసులను పరిశీలిస్తే దేశంలో ఇప్పటి వరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎలా పని చేస్తున్నాయో చెప్పవచ్చు. యూపీఏ ప్రభుత్వాల హయాంలో అవినీతి కుంభకోణాలపై ఆరోపణలు గుప్పించి 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్రమోదీ ప్రభుత్వం గతంలో కంటే ఎక్కువగా దర్యాప్తు ఏజెన్సీలను ఉపయోగించుకుంటోంది.

సిబిఐ,ఇడిలు చురుకుగా పనిచేస్తున్నాయి. కానీ ఒక్కటంటే ఒక్క కేసులో కూడా రాజకీయ నేతలకు శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. ప్రాంతీయ పార్టీలను అణచివేసేందుకు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణలున్నాయి. కేంద్రం అనుసరించిన వ్యూహాన్ని ఇప్పుడు ఎపిలోనూ కొనసాగిస్తున్నారని, దీనివెనక బిజెపి హస్తం ఉందని ప్రచారం సాగుతోంది. చంద్రబాబు అరెస్ట్ వెనక ఇలాంటి మతలబు ఉందని టిడిపి విమర్శిస్తోంది. నిజానికి సిఎం జగన్ కూడా వివిధ కేసుల్లో బెయిల్‌పై ఉన్నారు. 2019 ఎన్నికల ముందు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ఎన్డీఏ నుంచి తప్పుకోవడంతో జగన్ నేతృత్వంలోని వైసీపీని గెలిపించడంలో బీజేపీ కీలక పాత్ర పోషించిందన్న విమర్శలు ఉన్నాయి. ఆ తరువాత వైసీపీతో అవగాహన ఏర్పర్చుకుని జగన్‌ను కాపాడుతూ వస్తోందన్నది బహిరంగ రహస్యం.

గత నాలుగున్నర ఏళ్ల నుంచీ అదే సిబిఐ వివేకానంద రెడ్డి హత్యకేసులో ఏం సాధించిందో చూస్తూనే ఉన్నాం. ఇవన్నీ రానున్న సార్వత్రక ఎన్నికలకు ముందు ప్రాంతీయ పార్టీలను బలహీనం చేయడమో, లేక తమ భావి ప్రణాళికలకు అనుగుణంగా దాసోహం చేసుకోవడమో లక్ష్యంగా మోదీ, షాలు పన్నిన వ్యూహరచనలో భాగమన్న విమర్శలను కొట్టిపారేయలేం. భవిష్యత్తులో ఈ దేశంలో ప్రాంతీయ పార్టీలు అనేవే ఉండరాదన్న ఆక్రోశం మోడీలో ఉందని మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ లాంటివారు చేస్తున్న ఆరోపణలు ఆలోచించేవిగా ఉన్నాయి. రానున్న రోజుల్లో అన్ని ప్రాంతీయ పార్టీలను దేశ చిత్రపటం నుంచి నిర్మూలిస్తామని గతంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్ ప్రకాశ్ నడ్డా చేసిన ప్రకటన ఆషామాషీగా చేసిందనడానికి లేదు.

2024 సార్వత్రక ఎన్నికల తర్వాత ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం కేంద్రంలో అధికార స్థాపనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిసినందువల్లే ఆ పార్టీలను నిర్మూలిం చేందుకు, అదుపులో పెట్టుకునేందుకు బీజేపీ పన్నాగాలు పన్నుతుందని ఇండియా కూటమి ఆరోపిస్తూనే ఉంది. రాజకీయాల కోసం ఎప్పటికప్పుడు బిజెపి వ్యూహాలను అమలు చేస్తోంది. బిఆర్ఎస్‌తో పంచాయితీ పెట్టుకున్నట్లుగానే కనిపిస్తున్నా..ఇప్పుడు లోపాయకారిగా అవగాహనతో ముందుకు సాగుతూ కాంగ్రెస్‌ను దెబ్బతీసే యత్నాల్లో ఉంది. ప్రాంతీయ పార్టీలను దెబ్బతీయాలంటే విభజించి పాలించు వ్యూహాన్ని అమలు చేస్తోందన్న విమర్శలు ఉన్నాయి. అయితే ఎల్లవేళలా మోడీ, షాలే అధికారంలో ఉంటారనుకోవ డానికి లేదు. మహామహులు సైతం మట్టి కారిచారు. ఈ నిజాన్ని గమనించకపోతే వారు కూడా ఇలాంటి కేసులను భవిష్యత్‌లో ఎదుర్కోక తప్పదు.

అధినేత కెసిఆర్, ఇతర నేతల ప్రచారాలు సాగుతున్నాయి. తమ ప్రధాన శత్రువు కాంగ్రెస్ అన్నది తేలిపోయింది. దీనికితోడు కర్నాటకలో పార్టీ విజయం కూడా బిఆర్ఎస్‌ను వెన్నాడుతోంది. అందుకే కర్నాటకలో ఎన్నికల హామీలు అమలు కావడం లేదన్న వాదనను తెరపైకి తేవడం, అక్కడి కొందరు రైతులను రప్పించి ఇక్కడ ధర్నాలు, ఆందోళనలు చేయించడంతో చూస్తే... బిఆర్ఎస్‌లో స్పష్టమైన భయం కనిపిస్తోంది. దీనికితోడు కాంగ్రెస్‌లో అసంతృప్తులను పట్టుకుంటున్నారు. టిక్కెట్ రాని వారిని వెంటనే లాక్కునే యత్నంలో రంగంలోకి దిగుతున్నారు. పొన్నాల లక్ష్మయ్య, నాగం జనార్ధన్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డిలు ఈ కోవలేకే వస్తారు. వీరి రాకతో కాంగ్రెస్ ఖేలత్ ఖతం అన్నట్లుగా మాట్లాడుతున్నారు. అయితే ఇక్కడికి వచ్చే వారంతా తాము ధృతరాష్ట్ర కౌగిలిలోకి చేరామని త్వరలోనే తెలుసుకుంటారు. ఇకపోతే గడిచిన రెండు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ 'సెంటిమెంట్' ప్రచారాస్త్రంగా అబ్దిపొందింది. గత ఎన్నికల్లో చంద్రబాబు బొజ్లో కత్తిపెట్టుకుని తిరుగుతున్నాడని ప్రచారం చేసింది. ఈసారి కూడా అలాంటి సెంటిమెంట్‌నే నమ్ముకుంటే లాభం లేదని గ్రహించిన బీఆర్ఎస్.. కొత్త వ్యూహాన్ని అనుసరిస్తోంది. బీజేపీ కూడా నిన్నమొన్నటి దాకా ప్రధాని మోదీ ఫొటో చూపి ఎన్నికల ప్రచారం చేసింది. ఇప్పుడది పెద్దగా వర్కవుట్ కాదన్న విషయాన్ని గ్రహించింది.

భావోద్వేగ ప్రసంగా లకు వేదికవుతోంది. సీఎం కేసీఆర్ ఇప్పటికే ఈ అంశంపై భావోద్వేగ ప్రసంగం చేశారు. మాకు తిక్కరేగితే తడాఖా చూపిస్తాం అంటూ హెచ్చరించారు. కాంగ్రెస్ చేసిన ఈ దాడిని ఓటుతో తిప్పికొట్టా లంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ నేతలు కూడా.. తమ పాలనలో రాష్ట్రంలో ఏనాడూ కరువు గానీ, కర్ఫ్యూగానీ లేవని చెబుతున్నారు. ఇప్పుడు కాంగ్రెస్ వస్తే ఆగమవుతారని హెచ్చరిస్తున్నారు. మేనిఫెస్టో లోని హామీల కంటే ఇతర అంశాలపైనే దృష్టి పెడుతోంది. బిఆర్ఎస్ అధికారం లోకి రాకపోతే రాష్ట్రం సర్వనాశనం తప్పదని, కరెంట్ కష్టాలు, ట్రాన్స్‌ఫార్మర్ల కాలుడు తప్పవని హెచ్చరిస్తోంది. జనం కష్టాలు రెట్టింపవుతాయని బెదరిస్తున్నారు.. అయితే అందుకు కాంగ్రెస్ కూడా దీటుగానే ప్రచారం చేస్తోంది. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే.. నియంతృత్వం పెరిగిపోతుందని, దోపిడీకి అడ్డూఅదుపూ ఉండదని , కాంగ్రెస్ పార్టీలు ప్రజల్ని హెచ్చరిస్తూ ప్రచారం చేస్తున్నది. ఆ పార్టీ అధికారంలోకి వస్తే.. ఆ నేతలు పగ్గాలు చేపడితే.. మీరు ఆగం అవుతారని ప్రజల్ని హెచ్చరిస్తోంది. ఇరు పార్టీలు ఓటర్లపై మానసికంగా ప్రభావం చూపే అంశాలను ప్రచారాస్త్రాలుగా వాడుకుంటున్నాయి. బీఆర్ఎస్ గత రెండు ఎన్నికల్లోనూ సెంటిమెంట్ ను ఆయుధంగా ప్రయోగించి, విజయఢంకా

పనిచేసింది. ఫలితంగా భారీ మెజారిటీతో బీఆర్ఎస్ రెండోసారి అధికారంలోకి వచ్చింది. తాజా ఎన్నికల్లో సరికొత్త ఎత్తుగడను అనుసరిస్తోంది. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్ ప్రసంగాలు ఆ కోవలోనే ఉంటున్నాయి. బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రాకపోతే ఆగమైపోతామన్న భావనను ప్రజల్లో కల్పించేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్‌కు అధికారమిస్తే గోస పడతామన్న ఆందోళనను కలిగిస్తోంది. కరెంటు ఉండదని, రైతుబంధు, దళితబంధు లాంటివి బంద్ అవుతాయని, ధరణి రద్దవుతుందని పదేపదే ప్రస్తావిస్తున్నారు.

సీఎం కేసీఆర్ సైతం బహిరంగ సభల్లో ఇలాంటి భావోద్వేగ ప్రసంగాలే ఎక్కువగా చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా తమ ఆరు గ్యారెంటీల కంటే బీఆర్ఎస్‌కు కౌంటర్‌గా ఇతర అంశాలనే ప్రచారం చేస్తోంది. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే అవినీతికి హద్దుండదని, రాష్ట్రం మొత్తాన్ని కేసీఆర్ కుటుంబమే దోచేస్తుందని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేస్తు న్నారు. కేసీఆర్ వైఖరిని కూడా కాంగ్రెస్ తన ప్రచారాస్త్రంగా వాడుకుంటోంది. కేసీఆర్ ఎవరికీ అందుబాటులో ఉండరని, తాను కలవాలనుకుంటే తప్ప.. ఇతరులకెవ్వరికీ ఆయన అపాయింట్‌మెంట్ ఇవ్వరన్న ప్రచారం ఉధృతం చేసింది. ఎన్నికల్లో ప్రచారానికి వస్తున్నారని, లేకుంటే అస్సలు కనిపించరని రేవంత్ అంటున్నారు.

# ప్రాంతీయ పార్టీలపై పంజా

## అంతం చేసే క్రమంలో వ్యూహాలు - బిజెపి తీరుతో పెరుగుతున్న అసంతృప్తి

న్యూఢిల్లీ,అక్టోబర్31 బిజెపి అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాల కారణంగా దేశంలో అనేక ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు ఎదురుతిరిగే పరిస్థితి వస్తోంది. ప్రాంతీయ పార్టీలను అణచివేసే వ్యూహాలకు బిజెపి బాగా పదను పెడుతోంది. బెదిరింపులతో లొంగదీసుకోవడం..లేదా కేసులతో వేధించడం చేస్తోంది. తాజాగా ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ విషయంలో దీనిని గమనించవచ్చు. ఎన్ని కేసులు మోపినా పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీని, ఢిల్లీలో ఆప్‌ను తుదముట్టించడం సాధ్యం కాదని తేలింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిషా తో పాటు అనేక రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బీజేపీకి ప్రతిబంధకంగా మారాయి. 2014లో జాతీయ స్థాయిలో మోదీ ప్రభంజనం వీచినప్పటికీ ప్రాంతీయ పార్టీలు ఆ ప్రభంజనాన్ని తట్టుకున్నాయి. రాజకీయ పోరాటంలో ప్రజల మధ్యకు వెళ్లి, తమ నిర్ణయాలు, పాలన ఆధారంగా ప్రజల తీర్పును కోరాల్సిన పార్టీలు కుత్సిత మార్గాల ద్వారా ఒకదాన్నొకటి హరించుకునే ప్రయత్నం చేస్తే తమను ఏదో ఒకరోజు తిమింగలమే కబళించే పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు నడ్డా అన్న మాటలు అక్షరాలా రుజువవుతాయి. ఇవాళ బీజేపీ తనకు అండగా ఉన్నదని భావిస్తే అది రేపు 'ధృతరాష్ట్ర కౌగిలి'గా మారక తప్పదు. రానున్న రోజులు దేశంలోని బీజేపీ ప్రత్యామ్నాయ పార్టీలకు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలకు పరీక్షా సమయమే. ఈ ప్రతికూల పరిస్థితిని అధిగమించేందుకు మరో కొద్ది నెలలు అవి ధైర్యంగా, సాహసంతో పోరాడక తప్పదు. ఈ పోరాటంలో తెలుగుదేశం పార్టీ అయినా, మరో పార్టీ అయినా ఒంటరి కాదు. మోదీ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే ఢిల్లీ, బిహార్‌లలో బీజేపీ పరాజయం చెందింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో బీజేపీకి వచ్చిన ఓట్లు అసెంబ్లీ ఎన్నికల్లో 5 శాతం మేరకు తగ్గిపోయాయి.

2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలిచినప్పటికీ ఆ తర్వాత జార్ఖండ్, మహారాష్ట్ర, హర్యానా ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీల ప్రాబల్యం స్పష్టంగా కనపడింది. బిహార్‌లో తొలుత రాష్ట్రీయ జనతాదళ్ కథ ముగిస్తే లాలూ ప్రసాద్ యాదవ్ తర్వాత ఆ పార్టీ అంతం అవుతుందని భావించారు. కానీ ఆయన తనయుడు ఇప్పుడు ముందుకు వచ్చారు. జనతాదళ్ (యు)తో పొత్తు ఏర్పర్చుకుని నితీశ్ కుమార్‌ను ముఖ్యమంత్రిగా ప్రకటించింది. ఉత్తర ప్రదేశ్‌లో మాయావతిపై ఉన్న కేసుల ఆధారంగా ఆ పార్టీని నిర్వీర్యపరిచింది. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో బిఎస్‌పి గత ఎన్నికల్లో కంటే 9.5 శాతం ఓట్లను కోల్పోయింది. బిఎస్‌పి మూలంగానే బీజేపీ, ఎస్‌పి కంటే 47 సీట్లు అధికంగా గెలిచేందుకు కారణమైంది. మహారాష్ట్రలో తొలుత ఎన్‌సిపిని చీల్చే ప్రయత్నం చేసిన బీజేపీ విఫలమైంది. తర్వాత శివసేనపై దృష్టి కేంద్రీకరించి, ఎన్‌సిపిని చీల్చడంలో సఫలమయింది. ఇందుకు ఈడీ, సిబిఐలు దోహదం చేశాయనడంలో సందేహం లేదు. ఎన్‌సిపి నేతల్లో అజిత్ పవార్, ప్రఫుల్ పటేల్‌తో సహా అనేకమందిపై ఈడీ ఉచ్చు బిగించినందుకే వారు బీజేపీతో చేతులు కలిపారు. సంజయ్ రౌత్‌తో సహ ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన అనేక మందిపై ఆర్థిక నేరాలు దాఖలయ్యాయి. కర్ణాటకలో కూడా 2018లో జనతాదళ్ (ఎస్) నేతలపై ఆదాయ పన్ను కేసులు దాఖలు చేసి ఆ పార్టీని బలహీనపరిచే చర్యలు చేపట్టింది. అయితే ప్రాంతీయ పార్టీలను నిర్మూలించడం బీజేపీకి సాధ్యం కాదని తరవాత తరవాత తేలుతూనే ఉంది.

బిహార్‌లో నితీశ్ కుమార్ బిజెపి ప్రయత్నాలకు తన మహాకూటమి ద్వారా గండి కొట్టారు. మహారాష్ట్రలో ఎన్ని చేసినా ఎన్‌సిపి, శివసేన, కాంగ్రెస్‌ను పూర్తిగా దెబ్బతీయడం బీజేపీకి సాధ్యం కాకపోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లో మాయావతి తెరమరుగు అయినా అఖిలేశ్ యాదవ్ బలపడుతూ వస్తున్నారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీని అణచివేయాలని ఎంత ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదు. ఎన్డీఏతో కలిసి ఉంటే అకాలీదళ్, శివసేన మాదిరి సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం ఆయా పార్టీల్లో కనపడుతోంది. బీజేపీ కౌగిలి భరించలేని అన్నాడిఎంకే చివరిగా ఎన్డీఏ కూటమి నుంచి తప్పుకున్నట్లు ప్రకటిస్తే కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకోవడంతో బీజేపీ పట్ల తమిళనాడులో ఎంత వ్యతిరేకత ఉన్నదో స్పష్టమవుతోంది.

# విజయనగరం జిల్లా రైలు ప్రమాదంపై సందేహాలెన్నో



అమరావతి, అక్టోబర్ 31 విజయనగరం జిల్లాలో జరిగిన రైలు ప్రమాదంపై అనేక సందే హాలు ఉన్నాయి. ఈ ప్రమాదానికి కారణం సిగ్నలింగ్ వ్యవస్థలో సాంకేతిక లోపమా, మానవ తప్పి దమా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఒకే ట్రాక్‌పై రెండు రైళ్లు ఒకదాని వెనుక మరొకటి ప్రయాణిం చే సమయంలో ముందు వెళ్లే రైలు పట్టాలు తప్పినా, ఆగిపోయినా వెనుక వచ్చే రైలు ఆగిపోయేలా సిగ్నలింగ్ వ్యవస్థ పని చేయాలి. రైలు వేగం గంటకు 10, 15 కిలోమీటర్లకు పరిమితం కావాలి. విశా ఖపట్నం నుంచి పలాస వెళ్లే ప్యాసింజర్ నెమ్మదిగా వెళ్లినా వెనుక వచ్చిన రాయగడ ప్యాసింజర్ అధిక వేగంతో వచ్చి ఢీకొట్టడంతోనే పెనుప్రమాదం జరిగింది.

ప్రమాదం జరిగిన కంటకాపల్లి- అలమండ మార్గంలో ఆటోమేటిక్ సిగ్నలింగ్ వ్యవస్థ ఉంది. దీంతో ఒకే ట్రాక్‌లో రెండు రైళ్లు ఒకదాని వెనుక మరోటి ప్రయాణం చేయవచ్చు. అయితే మధ్యలో ఉండే సిగ్నళ్లు సక్రమంగా పనిచేసి, లోకోపైలట్లు వాటిని గమనిస్తూ రైళ్లను నడిపితేనే సురక్షిత ప్రయాణం

సాధ్యమవుతుంది. పలాస ప్యాసింజర్ కంటకాపల్లి దాటిన తర్వాత సాంకేతిక లోపంతో మిడిల్ లైన్ లో ఆగిపోయింది. అప్పటికే గ్రీన్‌సిగ్నల్ రావడంతో రాయగడ ప్యాసింజర్ కంటకాపల్లి స్టేషన్ దాటి వచ్చేసి, ఆగి ఉన్న పలాస ప్యాసింజర్‌ను వెనుక నుంచి ఢీకొట్టింది. ముందు వెళుతు న్న రైలు ఆగి పోతే మధ్యలో సిగ్నళ్లు రెడ్ లైట్‌లోకి మారిపోవాలి. అలాంటప్పుడు వెనుక వచ్చే రైలు లోకోపైలట్ బండిని ఆపాలి. సిగ్నళ్లలో గందరగోళం ఉంటే రైలు వేగాన్ని గంటకు 10- 15కి.మీ.కి పరిమితం చే యాలి. కానీ ప్రమాద సమయంలో రాయగడ ప్యాసింజర్ వేగం గంటకు 60 కి.మీ.గా డేటాలాగర్‌లో నమోదైంది. రాయగడ లోకో పైలట్ ముందు పలాస ప్యాసింజర్ ఉన్న విషయాన్ని కేవలం 70 మీటర్ల దూరంలో గుర్తించారని, ఆ తర్వాత బండిని ఆపేందుకు ప్రయత్నించినా సాధ్యం కాలేదని సమాచారం.

# 2.94 లక్షల కోట్లకు రాష్ట్ర బడ్జెట్..

2014లో రూ.62లక్షల కోట్లుగా ఉన్న రాష్ట్ర బడ్జెట్ ఇప్పుడు రూ. 2 లక్షల 94 వేల కోట్లకు చేరుకుందని గుర్తు చేశారు. తాగునీటిపై రాష్ట్ర ప్రభుత్వం రూ.36 వేల కోట్లు ఖర్చు చేసిందని, మిషన్ భగీరథ ద్వారా ప్రతీ ఇంటికి నల్లా కనెక్షన్ కల్పించామని చెప్పారు. విద్యుత్తు రంగంలో రూ.38 వేల కోట్లు ఖర్చు చేశామని, 2014లో 7,778 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తయ్యేదని, ఇప్పుడు 18,453 మెగావాట్లను ఉత్పత్తి చేసే సామర్థ్యానికి చేరుకున్నామన్నారు. పునరుత్పాదక విద్యుత్తు ఉత్పత్తిలోనూ తెలంగాణ ఎంతో ముందుందని పేర్కొన్నారు. తలసరి విద్యుత్తు వినియోగం 2126 యూనిట్లకు చేరిందని, ఇది దేశంలోనే అత్యధికమని ప్రస్తావించారు. కాగా, పర్యావరణ సవాళ్లను అధిగమించడానికి 280 కోట్ల మొక్కలు నాటామని, అందుకు తెలంగాణకు హరితహారం కింద రూ.10 వేల కోట్లను ఖర్చు చేశామన్నారు. ప్రతీ గ్రామంలో నర్సరీని నెలకొల్పామని, ప్రపంచంలో ఈ విధానం ఎక్కడా లేదని స్పష్టం చేశారు. టీఎస్‌ఐపాస్‌తో వేగంగా

..పరిశ్రమల ఏర్పాటును వేగవంతంగా అనుమతులు ఇస్తున్నామని, టీఎస్ ఐపాస్ విధానం ద్వారా కేవలం 15 రోజుల్లోనే అనుమతులు ఇస్తున్నామని. ఆలోగా అనుమతులు రాకపోతే పరిశ్రమను స్థాపించుకునే వెసులుబాటును కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని వివరించారు. 2014 నుంచి ఈ ఏడాది జనవరి వరకు రూ.3.31 లక్షల కోట్ల పెట్టుబడులతో 22100 పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని, తద్వారా 22 లక్షల 36 వేల పరోక్ష ఉద్యోగాలను సృష్టించామని, 2014లో రాష్ట్రం నుంచిరూ. 57 వేల కోట్ల విలువైన ఐటీ ఉత్పత్తులు ఎగుమతవ్వగా.. ఇప్పుడు రూ.1.83 లక్షల విలువైన ఎగుమతులుకు చేరామని వివరించారు. యాపిల్, గూగుల్, మైక్రోసాఫ్ట్, ఫేస్ బుక్, అమెజాన్ వంటి బహుళజాతి కంపెనీలు సైతం తమ యూనిట్లను హైదరాబాద్ లో ఏర్పాటు చేశాయన్నారు.

# స్వాతంత్ర్యానంతర సమస్యలపై ప్రత్యేక దృష్టి

## - ఉక్కుసంకల్పంతో పరిష్కరించిన పటేల్



న్యూఢిల్లీ,అక్టోబర్31 స్వాతంత్ర అనంతరం దేశంలో ఏర్పడ్డ అనిశ్చితిని, అనైక్యతను తన చతురతతో తొలగించిన ధీరుడు సర్దార్ వల్లభాయ్ పటేల్.'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్ 31. స్వాతంత్ర భారత భారత తొలి ఉప ప్రధాని, హోమ్ మంత్రిగా యాన చేసిన సేవలు చిరస్మరనీయం. బర్డోలీ వీరుడుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ .అనేక సమస్యలు పరిష్కరించారు. తొలి నుంచి విభజించు పాలించు విధానాన్ని అవలంభించిన ఆంగ్లేయులు మత ప్రాతిపదికన అఖండ భారతావనిని రెండు ముక్కలుగా చేశారు. అలాగే వెళ్తూ వెళ్తూ దేశంలోని సంస్థానాలకు స్వయం నిర్ణయాధికారాన్ని కూడా కట్టబెట్టారు. దీని ప్రకారం తమకు నచ్చితే సంస్థానాధీశులు భారత్ యూనియన్‌లో విలీనం కావచ్చు లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చు.మీరు భారత్‌లో లేదా... పాకిస్థాన్‌లో విలీనం కావచ్చే లేదంటే మీకు మీరు సొంతంగా రాజ్యాలు ఏలుకోవచ్చు' అనే స్వేచ్ఛను ఇచ్చారు. దీంతో సంస్థానాధీశులకు ఎక్కడలేని శక్తివచ్చింది. ఎవరికివారు జెండా ఎగరేయడం మొదలుపెట్టారు. అన్నింటికీ మించి హైదరాబాద్, జూనాగఢ్, కశ్మీర్ లాంటి కీలక సంస్థానాలపై పాకిస్థాన్ కన్నేసింది. ఒకవేళ అవి పాక్‌లో కలిసిపోతే నిత్యం అశాంతి, అస్థిరత, ఘర్షణలే. ఒకే ఇల్లులా ఉండాల్సిన దేశంలో ఇన్ని వేరు కుంపట్ల మంటలు భరించాలా? ఇలా కుదరదు.. పిల్ల రాజ్యాలన్నింటి తల్లి భారతి ఒడిలో చేర్చాలి... దేశమంతా ఒక్కటిగా ఉండాలి.. ఇందుకు ఉక్కు సంకల్పం కావాలి.. అలా సంస్థానాలను దేశంలో విలీనం చేసే బాధ్యతను 'ఉక్కు మనిషి' సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వీకరించారు. దీనికోసం ప్రత్యేకంగా కేంద్రంల 'రాష్ట్రాల శాఖ' ఏర్పాటైంది.ఈ సమస్యను తనదైన శైలిలో పరిష్కరించి ఇండియన్ బిస్మార్క్‌గా వల్లభాయ్ పటేల్ మన్ననలు అందుకున్నారు. జర్మనీ ఏకీకరణలో బిస్మార్క్ పాత్ర ఎలాంటిందో భారత యూనియన్‌లో స్వదేశీ సంస్థానాలు వీలినంలో పటేల్ ఉక్కు సంకల్పం అలాంటిది.

# డార్క్‌వెబ్‌లో 81 కోట్ల మంది భారతీయుల డేటా..

## దేశ చరిత్రలోనే అతిపెద్ద డేటా లీక్..!




దేశంలోని దాదాపు 81.5 కోట్ల మంది భారతీయులకు చెందిన సున్నితమైన డేటా ఇప్పుడు డార్క్‌వెబ్‌లో చక్కర్లు కొడుతోంది. భారత దేశ చరిత్రలోనే ఇదే అతిపెద్ద డేటా లీక్ కావచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు.

కొవిడ్-19 పరీక్షల సమయంలో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ సేకరించిన డేటాను దొంగిలించారు. కచ్చితంగా ఇది ఎక్కడి నుంచి లీకైందనే విషయం తెలియటంలేదు. దీనిపై సీబీఐ దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. '%ూఇఅ%0001' అనే హ్యాకర్ ఈ డేటాను అందుబాటులోకి తెచ్చాడు. అతడు ప్రదర్శించిన డేటా ఆధారంగా.. వీటిల్లో ఆధార్ కార్డ్, పాస్‌పోర్టుల సమాచారం, పేర్లు, ఫోన్ నంబర్లు, తాత్కాలిక, శాశ్వత చిరునామాలు ఉన్నాయి. ఈ సమాచారాన్ని ఐసీఎంఆర్ కొవిడ్ పరీక్షల సమయంలో సేకరించిందని హ్యాకర్ చెబుతున్నాడు.

అక్టోబర్ 9వ తేదీన ఈ డేటా చౌర్యం తొలిసారి వెలుగులోకి వచ్చింది. అమెరికాకు చెందిన సైబర్ సెక్యూరిటీ, ఇంటెలిజెన్స్ సంస్థ దీనిని గుర్తించింది. %ూఇఅ%0001 అనే వ్యక్తి పలు వేదికలపై తన వద్ద 81.5 కోట్ల మంది డేటా ఉందని.. వీటిల్లో భారతీయుల ఆధార్-పాస్‌పోర్టు సమాచారం ఉందని చెబుతున్నాడు. ఇందుకు సంబంధించిన లక్ష ఫైల్స్ అతడి వద్ద ఉన్నట్లు నిపుణులు గుర్తించారు. వీటిల్లో వాస్తవాలను గుర్తించేందుకు కొన్నింటిని ఆధార్ వెరిఫికేషన్ ద్వారా చెక్ చేశారు. అదంతా నిజమైన డేటానే అని నిర్ధారించుకొన్నారు.

చమురు ధరలతో యుద్ధమే

ఈ లీకేజీపై ది కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ ఆఫ్ ఇండియా (సీఈఆర్‌టీ-ఐఎన్) తక్షణమే ఐసీఎంఆర్‌ను అప్రమత్తం చేసింది. కొవిడ్ పరీక్షల సమయంలో సేకరించిన డేటా వైద్య ఆరోగ్య శాఖ, ఐసీఎంఆర్, నేషనల్ ఇన్ఫర్మాటిక్స్ సెంటర్ల వద్ద పడి ఉందని.. దీంతో ఎక్కడి నుంచి ఈ డేటా లీకైందనే విషయం తెలుసుకోవడం కష్టంగా మారిందని నిపుణులు అంటున్నారు. ఈ ఘటనపై కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ ఇప్పటి వరకు స్పందించలేదు. గతేడాది డిసెంబర్‌లో ఎయిమ్స్ దిల్లీలో కూడా కొన్ని కంప్యూటర్లను హ్యాకర్లు ఆధీనంలోకి తీసుకొని దాదాపు రూ.200 కోట్ల విలువైన క్రిప్టో కరెన్సీని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

# భారత్‌లో కొత్త 'మ్యాక్‌బుక్ ప్రో, ఐమ్యాక్' లాంచ్ - ధరలు, వివరాలు



ప్రపంచ మార్కెట్లో యాపిల్ ఉత్పత్తులకు భారీ డిమాండ్ ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని సంస్థ ఎప్పటికప్పుడు వినియోగదారుల కోసం కొత్త ఉత్పత్తులను పరిచయం చేస్తోంది.ఇందులో భాగంగా తాజాగా మ్యాక్‌బుక్ ప్రో, ఐ మ్యాక్ ఆవిష్కరించింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు ఈ కథనంలో తెలుసుకుందాం.మ్యాక్‌బుక్ ప్రో ఎమ్3 ధరలుయాపిల్ మ్యాక్‌బుక్ ఎమ్3, ఎమ్3 ప్రో, ఎమ్3 ప్రో మ్యాక్స్ అనే మూడు వేరియంట్లలో లభిస్తుంది. ధరలు సైజ్, ర్యామ్ వంటి వాటిని మీద ఆధారపడి ఉంటాయి. మ్యాక్‌బుక్ ప్రో ఎమ్3 ప్రారంభ ధర రూ. 1,69,900

14 ఇంచెస్ ఎమ్3 ప్రో ప్రారంభ ధర రూ. 1,99,900

16 ఇంచెస్ మ్యాక్‌బుక్ ప్రో ప్రారంభ ధర రూ. 2,49,900ఈ కొత్త యాపిల్ మ్యాక్‌బుక్ ప్రో కొనుగోలు చేయాలనుకునే వారు యాపిల్ స్టోర్లలో లేదా యాపిల్ స్టోర్ యాప్‌లో ఆర్డర్ చేసుకోవచ్చు. డెలివరీలు నవంబర్ 7 నుంచి ప్రారంభమవుతాయి.

ఐమ్యాక్ ధరలు

యాపిల్ 8-కోర్ %ఛూఖ% కలిగిన %అమీఛు౧% ధర రూ.1,34,900. ఇది గ్రీన్, పింక్, బ్లూ, సిల్వర్ కలర్లలో లభిస్తుంది. ఇది 8-కోర్ %జూఖ, 8+దీ% మెమరీ, 256%+దీ ౯ూణ%, రెండు థండర్‌బోల్ట్ పోర్ట్ వంటి ఫీచర్లతో మ్యాజిక్ కీబోర్డ్ అండ్ మ్యాజిక్ మౌస్‌తో వస్తుంది.

ఇదీ చదవండి:

81.5 కోట్ల భారతీయుల ఆధార్ వివరాలు లీక్ - అమ్మడానికి సిద్ధమైన హ్యాకర్!

ఐమ్యాక్ కొనుగోలు చేయాలనుకువారు యాపిల్ ఆన్‌లైన్ స్టోర్‌లో ఆర్డర్ చేసుకోవచ్చు. ఇది ప్రపంచ వ్యాప్తంగా 27 దేశాల్లో అందుబాటులో ఉంటుంది. డెలివరీలు నవంబర్ 7 నుంచి ప్రారంభమవుతాయి. ఇవి యాపిల్ స్టోర్లలో కూడా లభిస్తుంది.



# ప్రపంచకప్‌లో మా నెక్స్ట్ టార్గెట్ అదే

వన్డే ప్రపంచకప్‌లో మేటి జట్లకు అఫ్గానిస్థాన్ గట్టి షాక్‌లు ఇస్తోంది. ఇప్పటికే ఇంగ్లాండ్, పాకిస్థాన్‌లను ఓడించిన ఆ జట్టు తాజాగా శ్రీలంకను బెంబేలెత్తించింది.తొలుత శ్రీలంకను 241 పరుగులకే కట్టడి చేసిన అఫ్గానిస్థాన్.. ఈ లక్ష్యాన్ని మూడే వికెట్లు కోల్పోయి 45.2 ఓవర్లలోనే ఛేదించింది. ఈ విజయంతో పాయింట్ల పట్టికలో ఐదో స్థానానికి దూసుకొచ్చి సెమీస్ రేసులో నిలిచింది. మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో అఫ్గాన్ విజయం సాధిస్తే టాప్-4లో నిలిచే అవకాశముంది. ఇదిలా ఉండగా.. ప్రపంచకప్‌లో తమ తదుపరి లక్ష్యమేంటో అఫ్గాన్ హెడ్‌కోచ్ జోనాథన్ ట్రాట్ (%జీశీఅఫ్ష్టుఅ ఎతీశీ%) వెల్లడించాడు. అఫ్గాన్ జట్టులోని కొంతమంది ఆటగాళ్లు భారీ ఇన్నింగ్స్‌లు ఆడుతున్నా వాటిని సెంచరీలుగా మల్చలేకపోతున్నారని పేర్కొన్నాడు. మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో అఫ్గాన్ బ్యాటర్ల దృష్టి శతకం చేయడంపైనే ఉంటుందని జోనాథన్ ట్రాట్ తెలిపాడు'టోర్నమెంట్‌లో ఇప్పటివరకు చాలామంది సెంచరీలు చేశారు. కానీ, మా జట్టు తరఫున ఎవరూ శతకం సాధించలేదు. కాబట్టి.. మా నెక్స్ట్ టార్గెట్ అదే. ఎవరో ఒకరు ఈ బాధ్యత తీసుకుని ఆడతారు. ఎక్కువ సమయం క్రీజులో గడుపుతారు. మా ఆటగాళ్లు సెంచరీ చేస్తారనే నమ్మకం నాకుంది. భవిష్యత్‌లో వీరు సెంచరీలు చేయగలరనడంలో నాకు ఎటువంటి సందేహం లేదు. తదుపరి మ్యాచ్ నుంచే ఇది ప్రారంభమవుందని ఆశిస్తున్నా" అని హెడ్‌కోచ్ జోనాథన్ వివరించాడు. ప్రపంచకప్‌లో రెహ్మానుల్లా గుర్బాజ్, ఇబ్రహీం జాద్రాన్, రహమత్ షా సెంచరీలకు చేరువైనా ఆ ఫీట్‌ని సాధించలేకపోయారు.

# చెలరేగిన పేసర్లు.. బంగ్లా బ్యాటర్లు విలవిల!

## పాకిస్తాన్‌కు స్వల్ప లక్ష్యం



పాకిస్తాన్‌తో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ స్వల్ప స్కోరుకే పరిమితమైంది. పాక్ పేసర్ల ధాటికి నిలవలేక 45.1 పరుగులకే కథ ముగించింది. వన్డే వరల్డ్‌కప్-2023లో భాగంగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో బంగ్లా- పాక్ తలపడుతున్నాయి.

ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లాదేశ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఈ క్రమంలో పాక్ స్పీడ్‌స్టర్ షాహిన్ అఫ్రిది తొలి ఓవర్లోనే బంగ్లాకు షాకిచ్చాడు. ఐదో బంతికి ఓపెనర్? తాంజిద్ హసన్‌ను డకౌట్‌గా పెవిలియన్ చేర్చాడు.

వన్‌డౌన్ బ్యాటర్ నజ్ముల్ షాంటో(4)ను సైతం తక్కువ స్కోరుకే పరిమితం చేశాడు. నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన వికెట్ కీపర్ ముష్ఫికర్ రహీం(5)ను హ్యారిస్ రవూఫ్ అవుట్ చేశాడు.

ఇలా ఆరంభంలోనే వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న వేళ మరో ఓపెనర్ లిటన్ దాస్(45), మహ్మదుల్లా(56)తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరు అవుటైన తర్వాత కెప్టెన్ షకీబ్ అల్ హసన్(43) ఆ బాధ్యత తన భుజాన వేసుకున్నాడు. అయితే, లోయర్ ఆర్డర్‌లో ఆల్‌రౌండర్ మెహిది హసన్ మిరాజ్(25) తప్ప మిగతా వాళ్లంతా సింగిల్ డిజిట్ స్కోరుకే పరిమితమయ్యారు.

దీంతో.. 45.1 ఓవర్లలో 204 పరుగులు చేసి బంగ్లాదేశ్ ఆలౌట్ అయింది. పాకిస్తాన్ బౌలర్లలో పేసర్లు షాహిన్ అఫ్రిది మూడు, హ్యారిస్ రవూఫ్ రెండు, మహ్మద్ వసీం జూనియర్ మూడు వికెట్లు తీయగా.. స్పిన్నర్లు ఇఫ్తికార్ అహ్మద్, ఉసామా మిర్ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు.

ఇక స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్‌ను బంగ్లాదేశ్ కట్టడి చేస్తుందా లేదంటే మరోసారి పరాజయం పాలవుతుందా చూడాలి.

కాగా ఈ ఐసీసీ టోర్నీలో గత మ్యాచ్‌లో పసికూన నెదర్లాండ్స్ చేతిలో బంగ్లా చిత్తుగా ఓడిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో కేవలం ఒక్కటి మాత్రమే గెలిచి ప్రస్తుతం పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో ఉన్న బంగ్లా.. పాక్‌తో సహా మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలిచి టాప్-7లో నిలిస్తేనే చాంపియన్స్ ట్రోఫీ-2025 ఆడే అవకాశం దక్కించుకుంటుంది.

# అతడొస్తే అయ్యర్ బెంచ్ మీదే..


## సూర్యకు పెరుగుతున్న మద్దతు



సొంత గడ్డపై జరుగుతున్న వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు ఆరు విజయాలతో సెమీస్ బెర్తు ఖాయం చేసుకుంది. అయితే.. గాయం కారణంగా జట్టుకు దూరమైన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వస్తే పరిస్థితి ఏంటనేది అసక్తికరంగా మారింది.పాండ్యా వస్తే.. నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న శ్రేయస్ అయ్యర్... సొంత గడ్డపై జరుగుతున్న వన్డే ప్రపంచకప్‌లో భారత జట్టు ఆరు విజయాలతో సెమీస్ బెర్తు ఖాయం చేసుకుంది. అయితే.. గాయం కారణంగా జట్టుకు దూరమైన స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తిరిగి జట్టులోకి వస్తే పరిస్థితి ఏంటనేది అసక్తికరంగా మారింది. పాండ్యా వస్తే..

నాలుగో స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న శ్రేయస్ అయ్యర్ డగౌట్‌కే పరిమితం కావాల్సి రావొచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కీలకమైన స్థానంలో బ్యాటింగ్ చేస్తున్న అయ్యర్ ఇప్పటి వరకు ప్రపంచకప్‌లో పెద్దగా అకట్టకోలేకపోయాడు. జట్టు కష్టాల్లో ఉన్న సమయంలో పేలవ షాట్లతో పెవిలియన్‌కు చేరాడు. టోర్నీ ఆరంభంలో ఆస్ట్రేలియాతో జరిగిన పోరులో ఓపెనర్లు డకౌట్ అయిన సమయంలో క్రీజులోకి వచ్చిన అయ్యర్.. కోహ్లీకి అండగా నిలువాల్సింది పోయి అప్పనంగా వికెట్ ఇచ్చేశాడు. ఇక ధర్మశాలలో ఇంగ్లండ్‌తో పోరులోనూ దాదాపు ఇలాంటి పరిస్థితే కనిపించింది.ఇంగ్లీష్ బౌలర్ల ధాటికి శుభ్‌మన్ గిల్‌తో పాటు విరాట్ కోహ్లీ కూడా త్వరగా ఔట్ కావడంతో ఇన్నింగ్స్‌ను నిలబెట్టాల్సిన బాధ్యత అయ్యర్‌పై పడగా.. మరోసారి అతడు బ్యాట్ ఎత్తేశాడు. దీంతో అతడిపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఇక వరల్డ్‌కప్ తొలి నాలుగు మ్యాచ్‌ల్లో జట్టులో చోటు దక్కించుకోలేకపోయిన సూర్యకుమార్ యాదవ మాత్రం.. ఇంగ్లండ్‌పై చక్కటి ఇన్నింగ్స్(49 పరుగులు) ఆడాడు. తన సహజసిద్ధమైన ఆటను పక్కన పెట్టి జట్టుకు అవసరమైన సమయంలో నెమ్మదిగా ఆడుతూ పోరాడే స్కోరు అందించాడు. దీంతో పాండ్యా జట్టులోకి వస్తే శ్రేయస్ అయ్యర్ స్థానానికి ఎసరు వచ్చినట్లే అనే వాదనలు ఎక్కువయ్యాయి.

# దేవర సినిమాలో జాన్వీకపూర్ నెగటివ్ రోల్



జాన్వీకపూర్ కెరీర్‌లో ఎక్కువగా సక్సెస్‌లు లేకపోయినా? కథాంశాల ఎంపికలో ఆమె అభిరుచి బాగుంటుందని చెబుతారు. ఐదేళ్ల కెరీర్‌లో వినూత్న చిత్రాల్లో భాగమైందీ భామ. 'దేవర' చిత్రంతో ఆమె తెలుగులో అరంగేట్రం చేస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నది. కొన్ని మాసాల క్రితం విడుదల చేసిన జాన్వీకపూర్ ఫస్ట్‌లుక్ పోస్టర్ అందరిలో ఆసక్తిని పెంచింది. తాజా సమాచారం ప్రకారం కథాగమనంలో జాన్వీకపూర్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందని, రెండు భిన్న పార్శ్వాలు కలిగిన క్యారెక్టర్‌లో ఆమె కనిపిస్తుందని చెబుతున్నారు. సినిమా ద్వితీయార్థంలో జాన్వీకపూర్ పాత్ర నెగెటివ్ షేడ్స్‌తో సాగుతుందని, ఆమె అలా ఎందుకు మారాల్సి వచ్చిందనే అంశం కథలో కీలకంగా ఉంటుందని అంటున్నారు. తన క్యారెక్టర్‌లోని సర్‌ప్రైజింగ్ ఎలిమెంట్స్ నచ్చడం వల్లే జాన్వీకపూర్ ఈ సినిమాకు అంగీకరించిందని, దక్షిణాదిలో తన కెరీర్‌కు శుభారంభాన్నిచ్చే చిత్రమవుతుందనే ధీమాతో ఉందని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం ఇటీవలే గోవాలో కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసుకుంది. త్వరలో కర్ణాటకలో కొత్త షెడ్యూల్‌కు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.

# ఎల్లో శారీలో క్యూట్ క్యూట్‌గా కత్రీనా కైఫ్

కత్తిలాంటి చీర కట్టింది కత్రీనా కైఫ్.. పసుపు రంగు చీరలో ఆమె జిల్మంటోంది. వెస్టన్ వియర్ లో కేక పుట్టించే ఆ బాలీవుడ్ బ్యూటీ ఇప్పుడు ట్రెడిషనల్ సారీలో క్యూటీ లుక్ ఇచ్చింది. క్లోతింగ్ బ్రాండ్ ర్యా మ్యాంగో కోసం కత్రినా ఈ లుక్‌లో దర్శనమిచ్చింది. ఎల్లో కలర్ సారీకి.. మెరిసే గోల్డన్ బోర్డర్ ఉంది. పసుపు రంగు చీర కోసం కైఫ్ తన బ్లౌజ్‌ను కూడా సేమ్ కలర్‌నే వేసుకుంది. హాఫ్ స్లీవ్ బ్లౌజ్‌కు తగిట్లే.. ఆమె తన హెయిర్‌స్టయిల్‌ను చార్మింగ్‌గా ప్రజెంట్ చేసింది. ఇక ఆమె జ్వలరీ కూడా స్పెషల్‌గా ఉంది. చెవిరింగులు, గాజులు కొత్త షేప్‌లో ఆకట్టుకుంటున్నాయి. మేకప్ కూడా మెస్మరైజింగ్‌గా ఉంది. పింక్ లిప్స్, బ్లాక్ ఐలైనర్, కనుబొమ్మలు, చిన్న ఎర్రని బొట్టుతో స్టన్నింగ్ లుక్ ఇస్తోంది కత్రినా. ఇన్‌స్టాలో పోస్టు చేసిన ఆ పిక్స్ ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి.



# యానిమల్ సినిమాకు రెండు రింటర్వేల్స్..!

ఎప్పుడెప్పుడు వస్తుందా అని యావత్ ఇండియా మొత్తం కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తుంది. టీజర్, పాటలతోనే యానిమల్ సినిమాపై ఓ రేంజ్‌లో ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ చేశాడు సందీప్ రెడ్డి వంగా. ఇంకా ట్రైలర్ కూడా రిలీజ్ కాలేదు.. అప్పుడే బిజినెస్ లెక్కలు గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి. సౌత్, నార్త్ అన్ని ఏరియాల డిస్ట్రిబ్యూటర్‌లు హక్కుల కోసం ఎంతైనా ఖర్చు పెట్టడానికి రెడీ ఉన్నారట. కబీర్ సింగ్ టైమ్‌లో సందీప్.. అందరూ కబీర్ సింగ్‌ను వైలెంట్ సినిమా అంటున్నారు. అసలు వైలెన్స్ అంటే ఎలా ఉంటుందో నా నెక్స్ సినిమాలో చూపిస్తా అంటూ ఆ మధ్య సందీప్ రెడ్డి ఓ బోల్డ్ స్టేట్‌మెంట్ ఇచ్చాడు. ప్రీ టీజర్‌తోనే ఆ స్టేట్‌మెంట్‌కు జస్టిఫికేషన్ ఇచ్చాడు. ఇక సినిమా రిలీజ్ దగ్గరికొస్తున్న కొద్ది కొన్ని లీకులు సినిమాపై అంచనాలను ఆకాశానికి తీసుకెళ్తున్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన రన్ టైమ్ సోషల్ మీడియాను ఊపేస్తుంది. ఈ సినిమా రన్‌టైమ్ అక్షరాల 3 గంటల 30 నిమిషాలట. ఈ మధ్య కాలంలో ఇంత లెంగ్త్ రన్‌టైమ్‌లో ఒక్క సినిమా కూడా రాలేదు. నిజానికి ఇంత లెంగ్త్ రన్‌టైమ్‌తో ఆడియెన్స్‌ను థియేటర్‌లకు కట్టిపడేయం కత్తి మీద సామే. అయితే బాలీవుడ్ వర్గాల సమాచారం ప్రకారం.. సినిమా టెర్రిఫిక్‌గా ఉందని, ఒక్క నిమిషం కూడా బోర్ కొట్టుకుండా ఉంటుందని వినిపిస్తుంది. ఇంత లెంగ్త్ రన్‌టైమ్ అంటే మల్టిప్లెక్స్ థియేటర్‌లకు చుక్కేదురే అని చెప్పాలి. ఎప్పటికంటే కాస్త త్వరగానే ఆటలు మొదలు పెట్టాల్సి ఉంటుంది. అంతేకాకుండా పెద్ద సినిమాలకు ఆరు షోల వరకు చాన్స్ ఉంటే.. యానిమల్ సినిమాకు మాత్రం ఐదు షోలు మాత్రమే వేసుకునే చాన్స్ ఉంటుంది. ఇక సింగిల్ స్క్రీన్ థియేటర్‌లలో కూడా టైమింగ్స్ మారే చాన్స్ ఉంటుంది. అయితే ఇందులో నిజమెంతుందో తెలియాంటే మాత్రం ఇంకొన్ని రోజులు వేచి చూడాల్సిందే. రష్మిక హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాలో రక్తపాతం ఊహించని రేంజ్‌లో ఉంటుందని.. మనం ఎన్ని ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకుంటామో దానికి వంద రేట్లు ఎక్కువే ఉంటుందని సినిమాలో నటించిన వాళ్లు చెబుతున్నారు. ఇప్పుడు అసలు బార్డర్‌లు లేని యానిమల్‌తో ఏ రేంజ్‌లో విధ్వంసం సృష్టిస్తాడో ఊహకు కూడా అందకుండా ఉంది.

# అలాంటి అబ్బాయి కావాలి : నిత్యమీనన్



నిత్యామీనన్ పెళ్లి.. ఈ అంశం గురించి రెండుమూడేళ్లుగా ఎవరికి తోచినట్టు వాళ్లు రాసుకుంటూనేవున్నారు. కానీ నిత్యా మాత్రం మౌనంగానే ఉండిపోయిందిగానీ పెద్దగా సమాధానాలు చెప్పిన సందర్భాలు తక్కువే. ఇటీవల ఓ ఇంటర్‌వ్యూలో మాత్రం పెళ్లిపై తనకున్న అభిప్రాయం గురించి వివరంగా చెప్పింది నిత్య. ' నేను సంస్కృతిని గౌరవిస్తా. సంప్రదాయబద్ధంగా పెరిగిన అమ్మాయిని. నా గురించి ఏమీ తెలీకుండానే పనిగట్టుకొని నాపై కొందరు దారుణమైన రాతలు రాశారు. అప్పుడు నిజంగా బాధపడ్డా. చివరికి నా పెళ్లి విషయంలోనూ చాలా రూమర్లు వచ్చాయి. కొందరైతే పెళ్లి జరిగిపోయిందని కూడా రాసేశారు. ప్రోగ్రామ్స్ కూడా టెలికాస్ట్ చేశారు. వాటిని చూసి ఎంజాయ్ చేశాను తప్ప సీరియస్‌గా తీసుకోలేదు. తీసుకోను కూడా. నిజానికి పెళ్లి అనే అంశంపై నాకు ఖచ్చితమైన అభిప్రాయం ఉంది. స్థిరమైన ఆలోచనలూ ఉన్నాయి.

పెళ్లి అనేది స్త్రీపురుషులిద్దరికీ ఆర్థికపరమైన భరోసా ఇవ్వాలనేది కొందరి అభిప్రాయం. నా వరకూ అది అక్కర్లేదు. సామాజిక భద్రత కావాలి.

అలాంటి భరోసా ఇచ్చే అబ్బాయి దొరికితే తప్పకుండా చేసుకుంటా' అంటూ మనసును ఆవిష్కరించింది



# 49 వయస్సులో గ్లామర్‌తో ఆకట్టుకుంటున్న కాజోల్

సినిమా పరిశ్రమలో చాల కొద్దిమంది నటీమణులు మాత్రమే ఎక్కువకాలం కొనసాగ గలుగుతున్నారు. అందులో కాజోల్ దేవగన్ ఒకరు. సుమారు 31 సంవత్సరాల పాటు చిత్రసీమలో కొనసాగడం అంటే మామూలు మాటలు కాదు. అటువంటి కాజోల్ 1992లో తన మొదటి సినిమా 'బేఖుది' తో మొదలు పెట్టి ఈరోజు వరకు సినిమాలు, వెబ్ సిరీస్ లలో నటిస్తూ, కాజోల్ తన అందచందాలతో ఇంకా యువనటీమణులకి తానేమీ తీసిపోని అన్నట్టుగా వున్నారు. ఈ సంవత్సరం 'లస్ట్ స్టోరీస్2' అనే సినిమాలో నటించిన కాజోల్, తరువాత 'ది ట్రయల్' అనే వెబ్ సిరీస్ లో కూడా నటించింది. ఈ వెబ్ సిరీస్ లో కాజోల్ నటనని అందరూ ప్రశంసించడమే కాకుండా, ఆమె ఇందులో చాలా బోల్డ్ పాత్ర చేసిందని కూడా అన్నారు. అలాగే ఈమధ్య దసరా ఉత్సవాల్లో కాజోల్ చాలా చురుకుగా పాల్గొనడమే కాకుండా సప్తమి, అష్టమి, నవమి ఈ మూడు రోజులు తన కుటుంబ సభ్యులు అందరితో సంబరాలు చెయ్యడమే కాకుండా, వచ్చిన చాలామంది అతిధులకు భోజనాలు కూడా ఏర్పాటు చేసింది కాజోల్. ఆ మూడు రోజులు ఎంతో భక్తి శ్రద్ధలతో తన కుటుంబం, తన తల్లి, నటి అయిన తనూజ, అలాగే అజయ్ దేవగన్ తరపున బంధువులు, అందరితో చాలా సందడిగా దసరా ఉత్సవాలు జరుపుకున్న కాజోల్ ఆ ఫోటోలను అన్నీ తన సాంఘీక మాధ్యమంలో పోస్ట్ చేసింది. అలాగే తన మూడు రోజుల దసరా సంబరాలకు బాలీవుడ్ నుండి ఎంతోమంది హాజరయ్యారు. అందులో ముఖ్యంగా రాణి ముఖర్జీ, జయ బచ్చన్ కూడా వున్నారు. వీరితో పాటు చాలామంది బాలీవుడ్ నటీనటులు కాజోల్ ఆహ్వానం మేరకు హాజరయ్యారు. కాజోల్, అజయ్ దేవగన్ కుమారుడు యుగ్, సోదరి కుమారుడు అమన్ దేవగన్ ఇద్దరూ వచ్చిన అతిధులకు భోజనాలు వడ్డిస్తూ ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా పండగా చేసుకుంది కాజోల్. 49 ఏళ్ల కాజోల్ ఈరోజుకి ఎంతో గ్లామర్ గా ఉంటూ, తన అందచందాలతో, నటనతో అందరినీ మెప్పిస్తూ, సినిమాలు, వెబ్ సిరీస్ లు చేసుకుంటూ వెళుతోంది.

PRINTER,PUBLISHER, EDITOR AND OWNER BINGI SATHAIAH YADARDHAVAADHI TELUGU DAILY ,PRINTED AT MEGA PRINTER'S HNO,11-52 INDIRANAGAR ,SIDDIPET 502103,Email,yadaardhavadhieditor@gmail.com TELTEL/ 2023/85376 INDIRANAGAR, PRASHANT NAGAR,SIDDIPET-PIN CODE,502103 PUBLISHING FROM #1-3-183/40/46/29 HYDERABAD -20